


నేటి దినపత్రిక సూర్య

www.suryaa.com

వైఎస్ఆర్ కడప

బుధవారం 07 మే 2025

పేజీలు - 10


## అంతరాయం లేకుండా
# విద్యుత్ సరఫరా

**వేసవి సమస్యలను అధికమించాలి**

**విద్యుత్ మౌలిక సదుపాయాలు - అభివృద్ధిపై సమీక్ష**





కడప ప్రతినిధి - మేజర్‌న్యూస్:

జిల్లా వ్యాప్తంగా అన్ని గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో ఎక్కడా కూడా అంతరాయం జరగకుండా నిరంతర విద్యుత్ సరఫరా జరిగేలా చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి సంబంధిత విద్యుత్ శాఖ ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్ లోని పిజిఆర్ఎస్ హాలులో.. ఏపీఎస్పీడిసిఎల్ ఆధ్వర్యంలో జిల్లా విద్యుత్ కమిటీ సమీక్షా సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి తోపాటు జమ్మలమడుగు, కమలాపురం, ప్రొద్దుటూరు ఎమ్మెల్యేలు హాజరయ్యారు. అందులో ఏపీఎస్పీడిసిఎల్ కడప జిల్లా పరిధిలో పునర్వ్యవస్థీకరించిన విద్యుత్ పంపిణీ రంగ పథకం మార్గ దర్శకాలకు అనుగుణంగా - జిల్లాలో విద్యుత్ మౌలిక సదుపాయాలు - అభివృద్ధి, అనుబంధ శాఖల సమన్వయం తదితర ప్రధానాంశాలపై చర్చించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. వేసవిని దృష్టిలో ఉంచుకుని రానున్న రెండు నెలలు జిల్లాలోని అన్ని ప్రాంతాల్లో ..మిగతా 2పేజీలో

**ట్రిపుల్ ఐటీలో విద్యార్థులు ధర్నా** 4లో





# మాటల్లేవు.. చేతలే..!

- జిల్లాలో భూకబ్జాలపై దూకుడు పెంచిన కలెక్టర్ డాక్టర్ శ్రీధర్ చెరుకూరి
- బి.కోడూరు ఆక్రమణలు మొదలు సజ్జల ఎస్టేట్ భూముల వరకు...
- ప్రభుత్వానికి ఉన్నస్థాయి నివేదిక
- 700 ఎకరాలు స్వాధీనానికి రంగం సిద్ధం

కడప బ్యూరో - మేజర్‌న్యూస్

కలెక్టర్ డాక్టర్ శ్రీధర్ చెరుకూరి దూకుడు పెంచారు. ప్రభుత్వ భూముల అక్రమణదారుల భరతం పడుతున్నారు. పార్టీలకు అతీతంగా ఎవరు ప్రభుత్వ, అటవీ, ఇరిగేషన్ భూములు అక్రమించినా చూస్తూ ఊరుకునేది లేదని తేల్చి చెబుతున్నారు. మాటల్లేవు.. మాట్లాడుకోవడాల్లేవు.. అంతా చేతలే అన్నట్లు వ్యవహరిస్తున్నారు. జిల్లా వ్యాప్తంగా భూకబ్జాలకు ఆయన ఏర్పాటు చేసిన టాస్క్‌ఫోర్స్ కమిటీ మౌనంగా తనపని తాను చేసుకుపోతూ విచారించి భూ కబ్జాలను నిర్ధారిస్తుంటే, వాటిని నేరుగా పరిశీలించి ప్రభుత్వ భూములను స్వాధీనం చేసుకునేందుకు కలెక్టర్ చర్యలు తీసుకుంటున్నారు. బద్వేల్ నియోజక వర్గంలోని బి.కోడూరు మండలంలో జరిగిన భూకబ్జాలు మొదలు నిన్నటి పాతకడప చెరువు అక్రమ లేఅవుట్ల వరకు తనమార్కు చర్యలు స్పష్టంగా కనిపిస్తున్నాయి. ఇప్పటికే 700 ఎకరాలకుపైగా ప్రభుత్వ భూములు కబ్జాకు గురైనట్లు తెలుస్తోంది. వాటిని తిరిగి సొంతం చేసుకునేందుకు కలెక్టర్ ప్రయత్నాలు మొదలు పెట్టారు. ఇప్పటికే ప్రభుత్వానికి నివేదిక పంపారు.

**కడప** జిల్లాలో గత ఐదేళ్ళుగా భూకబ్జాలు అధికమయ్యాయి. ప్రభుత్వ భూములు కనిపిస్తే కబ్జారాయుళ్ళు గద్దల్లా వాలి వాటిని సొంతం చేసుకుంటున్నారు. అధికారాన్ని అడ్డుపెట్టుకుని వందల ఎకరాలు స్వాధీనం చేసుకున్నారు. ప్రభుత్వ పొరంబోకు, వాగులు, వంకలు, చెరువులు, అటవీ భూములను చెరబట్టి సాగు చేస్తున్నారు. బోగస్ పట్టాలు సృష్టించి తమ పూర్వికులదనో.. కొనుగోలు చేశామనో చెప్పుకుని పెద్ద ఎత్తున తోటలు సాగు చేస్తున్నారు. ప్రధానంగా కొంత మంది వైసీపీ నేతల భూకబ్జాల భాగోతం శృతిమించింది. వందల ఎకరాల్లో ఉద్యాన తోటలను సాగు చేస్తూ దర్జాగా అనుభవిస్తున్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే ప్రధానంగా భూకబ్జాలపై ప్రభుత్వ పెద్దలు ఫోకస్ పెంచారు. ప్రభుత్వ భూముల దురాక్రమణను సహించేది లేదని తేల్చిచెబుతూ రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వ, ప్రైవేటు భూముల రీసర్వే చేపట్టింది. ఇందులో భారీగా అక్రమాలు వెలుగు చూడటంతో వాటిని నిగ్గుతేల్చాలని ప్రభుత్వం సంకల్పించి రెండవ విడత కూడా సర్వే నిర్వహించింది. ఈక్రమంలో వైసీపీ నేతల భూభాగోతాలపై పెద్ద ఎత్తున ఫిర్యాదులు అందాయి. దీంతో వీటిపై లోతుగా అధ్యయనం చేయాలని జిల్లా ..మిగతా 2పేజీలో

## ఎమ్మెల్యే ఆదినారాయణ రెడ్డి చొరవతో...
# టిడ్కోకు మహర్దశ..

**ఎమ్మెల్యే చొరవతో రూ.9.4 కోట్లు నిధులు మంజూరు**

**నీరు, సీసీ రోడ్లు, డ్రెయినేజీ మౌలిక సదుపాయాల కల్పన**

**జూలై నెల చివరి నాటికి లబ్ధిదారులకు టిడ్కో ఇళ్లు కేటాయింపు**

**ఎన్టీఆర్ ఇళ్ల మౌలిక వసతులకు రూ.2 కోట్లు మంజూరు.**

**ఇప్పటి వరకు 1550 ఇళ్లకు గాను 870 ఇళ్లు రిజిస్ట్రేషన్ ప్రక్రియ పూర్తి**

**మిగిలిన 680 ఇళ్లు రిజిస్ట్రేషన్ ప్రక్రియ జరుగుతుంది**

**యర్రగుంట్ల మున్సిపల్ కమీషనర్ శేషఫణి**

ఎర్రగుంట్ల రూరల్ మేజర్ న్యూస్:

ఎర్రగుంట్ల నగర పంచాయతీ పరిధిలోని నిరుపేదల కోసం నిర్మించదలచిన టిడ్కో ఇల్లు పనులు పూర్తి కావచ్చుఆయి ఇందుకు సంబంధించి మౌలిక వసతుల కోసం సుమారు రూ. 9.4 కోట్లు ..మిగతా 2పేజీలో



## రూ.30 కోట్లతో బయో రిమిడియేషన్
# ప్లాంట్ ప్రారంభించిన ఎమ్మెల్యే పుత్తా చైతన్య రెడ్డి



కడప ప్రతినిధి - మేజర్ న్యూస్

చింతకొమ్మాదిన్నె మండలం కొలుముల పల్లె పంచాయతీలోని ఎన్టీపీసీ - మద్దిమడుగు నర్సరీ ఎదురుగా రూ.30 కోట్ల తో 4 నాలుగు లక్షల టన్నుల సామర్థ్యం కలిగిన బయో రిమిడియేషన్‌ను కమలాపురం ఎమ్మెల్యే పుత్తా కృష్ణ చైతన్య రెడ్డి ప్రారంభించారు. స్వచ్ఛఆంధ్ర - కడప మున్సిపల్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో డంపింగ్ యార్డులో బయో ..మిగతా 2పేజీలో

## రూ.30 కోట్లతో బయో రిమిడియేషన్ ప్లాంట్ ప్రారంభించిన ఎమ్మెల్యే పుత్తా చైతన్య రెడ్డి

(మొదటి పేజీ తరువాయి)
రిమిడియేషన్, బయో మైనింగ్ ద్వారా లెగసీ వెస్ట్ రిక్లమేషన్ ను పుత్తా కృష్ణ చైతన్య రెడ్డి మంగళవారం పరిశీలించి అనంతరం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పుత్తా చైతన్య రెడ్డి మాట్లాడుతూ.. గత వైసీపీ ప్రభుత్వం లో పేరుకుపోయిన చెత్తను తొలగించకుండా ఉండిపోవడంతో చుట్టుపక్కల గ్రామాలకు విష జ్వరాలు వ్యాధులు వ్యాపిస్తున్నాయన్నారు.ప్రస్తుతం కేంద్రం, రాష్ట్ర ప్రభుత్వం కలిసి కడప - కమలాపురం నియోజకవర్గం లోని కార్పొరేషన్ పరిధిలోని 4లక్షల టన్నుల చెత్తను తొలగించి, రూ. 30 కోట్ల ఖర్చుతో బయో రిమిడియేషన్, లెగసీ వెస్ట్ రిక్లియేషన్ చేస్తున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. పేపర్స్, కవర్స్, ప్లాస్టిక్, ఐరన్ సపరేట్ చేసి అందులోని మెటీరియల్ ను గుంతలకు వాడుకోవచ్చని ఎమ్మెల్యే పుత్తా కృష్ణ చైతన్య రెడ్డి చెప్పారు. వచ్చే అక్టోబర్ 2 గాంధీ జయంతి నాటికీ కంప్లిట్ చేసి స్వచ్ఛఆంధ్రప్రదేశ్ చేయడమే లక్ష్యంగా పనులు చేపట్టినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా టీడీపీ అధ్యక్షులు ఆర్ శ్రీనివాసుల రెడ్డి, కడప మున్సిపల్ కమిషనర్ మనోజ్ కుమార్ రెడ్డి, అడిషినల్ కమిషనర్ రాకేష్ చంద్రా తోపాటు కార్పొరేషన్, చింత కొమ్మదిన్నె మండల టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## అంతరాయం లేకుండా విద్యుత్ సరఫరా

(మొదటి పేజీ తరువాయి)



ఎలాంటి కొరత రాకుండా ప్రత్యేక, ప్రత్యామ్నాయ చర్యలు చేపట్టాలన్నారు. ప్రధానంగా కడప నగరంతో పాటు అన్ని మున్సిపాలిటీల్లో గృహ, వాణిజ్య, పారిశ్రామిక అవసరాలకు అంతరాయం లేకుండా నాణ్యమైన విద్యుత్ ను అం దించాలన్నారు. ఎక్కడైనా ఇబ్బందులు ఉంటే, ఏవైనా అవసరం అయితే ప్రతి పాదనలను అందజేసి.. త్వరితగతిన పనులను పూర్తి చేయాలన్నారు. రీవాం ప్డ్ డిస్ట్రిబ్యూషన్ సెక్టార్ స్కీమ్ గురించి మాట్లాడుతూ.. ఈ స్కీమ్ విద్యుత్ పంపిణీ రంగ వ్యవస్థ యొక్క ఆర్థిక, కార్యాచరణ సామర్థ్యాన్ని మెరుగుపరచడానికి భారత ప్రభుత్వంచే అమలు చేయబడిన బృహత్తర కార్యక్రమం అన్నారు. రాష్ట్రంలో విద్యుత్ వినియోగదారులకు విద్యుత్ సరఫరాలో నాణ్యత విశ్వసనీయతను పెంచే లక్ష్యంతో ఎపి సదరన్ పవర్ డిస్ట్రిబ్యూషన్ కంపెనీ లిమిటెడ్ వారు ఆర్డిఎస్-ఎస్ కార్యక్రమాన్ని సమర్థవంతంగా అమలు చేస్తోంద న్నారు. అంతేకాకుండా మౌలిక సదుపాయాలు - ఆధునీకరణ విషయంలో.. ఏపీఎస్పీడిసిఎల్ పరిధి లో ఇప్పటికే ఉన్న మౌలిక సదుపాయాలను ఆధునీ కరించడం, వ్యవసాయ ఫీడర్ల విభజన, 24 గంటలు విద్యుత్ సరఫరా అందించడంపై దృష్టి సారిస్తోందన్నారు. గ్రామీణ ప్రాంతాలకు 3 దశల విద్యుత్ సరఫరా, పాత ట్రాన్స్‌ఫార్మర్‌లను మార్చడం, కొత్త సబ్‌స్టేషన్‌లను ఏర్పాటు చేయడంతో సహా ఓవర్‌లోడెడ్ 33 కెవి, 11 కెవి ఫీడర్‌ల విభజన ప్రక్రియను నిర్వహిస్తోం దన్నారు.

**జిల్లాకు రూ. 279.03 కోట్లు విడుదల...**

ఆర్డిఎస్ఎస్ అనేది సంస్కరణ ఆధారిత ఫలితాల లింక్డ్ పథకం అన్నారు. నిరంతరాయంగా, నాణ్యమైన, నమ్మదగిన మరియు సరసమైన విద్యుత్ సరఫరాను అందించడానికి 2021 జూలై 20వ తేదీన ఈ పథకం ప్రారంభించబడిందన్నారు. 5 సంవత్సరాల వ్యవధి కలిగిన ఈ పథకం (2026 వరకు నిర్వహణలో ఉంటుందన్నారు. దేశ వ్యాప్తంగా ఈ పథకం మొత్తం విలువ రూ. 3,03,758 కోట్లు అన్నారు. మన రాష్ట్రంలో ఏపీఎస్పీడిసిఎల్ కు రూ. 5160.64 కోట్లు కేటాయించగా రూ. 3096.38 కోట్లు విడుదల చేయడమైనదన్నారు. వైఎస్ఆర్ కడప జిల్లాకు సంబంధించి రూ. 465.03 కోట్లు కేటాయించగా, రూ. 279.03 కోట్లు విడుదల చేయడం జరిగిందన్నారు. అలాగే.. స్మార్ట్ మీటర్ల ఇన్ స్టాలేషన్ కు గాను రూ.184.12 కోట్లు ఖర్చు చేస్తున్నట్లు తెలిపారు.

**వ్యవసాయ అవసరాలకు అంతరాయం లేకుండా చూడాలి..**
**ఎమ్మెల్యే పుత్తా కృష్ణ చైతన్య రెడ్డి**

కమలాపురం ఎమ్మెల్యే పుత్తా కృష్ణ చైతన్య రెడ్డి మాట్లాడుతూ.. కమలాపురం నియోజకవర్గంలో - రైతులకు వ్యవసాయ అవసరాలకు ఎలాంటి అంతరాయం లేకుండా విద్యుత్ సరఫరా అందేలా చర్యలు తీసుకోవాలన్నారు. నివాస ప్రాంతాల్లో, ఇండ్లపైన - హైటెన్షన్ - 11 కె.వి, 240 వోల్టుల విత్యుత్ లైన్ల తొలగింపునకు విద్యుత్ అధికారులు సత్వర చర్యలు చేపట్టాలన్నారు. ప్రొద్దుటూరు ఎమ్మెల్యే వరదరాజుల రెడ్డి మాట్లాడుతూ.. రైతులకు ఎలాంటి ఆర్థిక భారం లేకుండా.. వ్యవసాయ అవసరాలకు విద్యుత్ పరికరాలు గానీ, మౌలిక సదుపాయాలు గానీ, విద్యుత్ సరఫరాను లాభాపేక్ష లేకుండా చేపట్టాలన్నారు. రైతుల నుండి విద్యుత్ శాఖ అధికారులు ఎలాంటి అదనపు వసూళ్లకు పాల్పడకూడదని హెచ్చరించారు. జమ్మలమడుగు ఎమ్మెల్యే ఆదినారాయణ రెడ్డి మాట్లాడుతూ... ప్రతి అధికారి - రైతులతో సమన్వయం చేసుకుంటూ పని చేయాలన్నారు. జిల్లాలో పారిశ్రామిక అవసరాలకు, ఇరిగేషన్ అవసరాలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా విద్యుత్ అధికారులు చర్యలు చేపట్టాలన్నారు. సూర్యఘర్ పథకాన్ని జిల్లాలో సమర్థవంతంగా అమలు చేసి.. విద్యుత్ ఆదాకు సహకరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏపీ ఎస్పీడిసిఎల్ ఎస్ఈ రమణ, ఏఈలు, డీఈలు, జేఈలు అనుబంధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మాటల్లేవు..చేతలే..!

(మొదటి పేజీ తరువాయి)
కలెక్టర్లను ప్రభుత్వం ఆదేశించింది. ఈనేపథ్యంలో కడప కలెక్టర్ డాక్టర్ శ్రీధర్ చెరుకూరి జిల్లాలో జరిగిన భూకబ్జాలపై ప్రత్యేకంగా దృష్టిపెట్టారు. వీటిని నిగ్గు తేల్చేందుకు ప్రత్యేక టాస్క్‌ఫోర్స్ కమిటీని ఏర్పాటు చేశారు. ఇందులో జాయింట్ కలెక్టర్, సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ అసిస్టెంట్ డైరెక్టర్, ఫారెస్ట్ అధికారులు, రెవెన్యూ డివిజన్ అధికారులను సభ్యులుగా కొనసా గుతున్నారు. ఏదైనా భూకబ్జాలపై ఆరోపణలు వచ్చినా, ఫిర్యాదులు అందినా వాటిపై టాస్క్‌ఫోర్స్ కమిటీ విచారిస్తుంది. ఆతరువాత కలెక్టర్ నేరుగా రంగంలోకి దిగి ఆ భూములపై ప్రభుత్వానికి పూర్తిస్థాయి నివేదిక పంపడం, వాటిని స్వాధీనం చేసుకోవడం జరుగుతుంది. ఈ భూఅక్రమాలకు ఎవరైనా రెవెన్యూ సిబ్బంది సహకరించినా వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేసి శాఖపరమైన చర్యలు తీసుకుంటున్నారు. మైదుకూరు ప్రాంతంలో జరిగిన భూకబ్జాల్లో 22 మంది సిబ్బంది పాత్ర ఉందని తెలిసిన వెంటనే వారిపై చర్యలు తీసుకోవడంతోనే కలెక్టర్ తన యాక్షన్ షురూ చేశారు. ఆ తరువాత బద్వేల్ నియోజక వర్గంలోని బి.కోడూరు, కలసపాడు మండలాల్లో పెద్ద ఎత్తున ప్రభుత్వ భూములు కబ్జాకు గురైనట్లు తెలుసుకుని వాటిపై ప్రత్యేక బృందాలతో సర్వే చేయించారు. డ్రోన్ కెమెరాలతో ఆప్రాంతాన్ని జల్లెడపట్టి ప్రభుత్వ, అటవీ భూములు కబ్జాకు గురయ్యాయని నిర్ధారణకు వచ్చారు. బద్వేల్ ప్రాంతంలోని ఒక బడా వైసీపీ నేత సోదరుడు, బావమర్ది ఈభూములు ఆక్రమించినట్లు స్పష్టమైన ఆధారాలు వెలుగు చేశారు. బి.కోడూరు మండలంలోని మున్నెల్లి రెవెన్యూ పొలంలో సర్వే నెం.1635-1 నుంచి 2736 వరకు అంతా అటవీశాఖ భూములు, కుంటలు తదితరాలు ఉన్నట్లు తెలుస్తోంది. సర్వే నెం.22లో నది ఉండగా మిగతా వాటిల్లో 20 ఎకరాలు భూములున్నాయి. కలసపాడు మండలంలోని శంకవరం రెవెన్యూ పొలంలో సర్వే నెం.2693 నుంచి 2696 వరకు డాట్ ల్యాండ్, 2662లో అటవీ, 2663లో కొండ, 2665లో చుక్కల భూమి, 2692/6 నుంచి కొండ, ఇతరత్రా భూములున్నాయి. అయితే కలసపాడు, బి.కోడూరు మండలాల్లో ఇప్పటికే ఆక్రమితమైన ప్రభుత్వ భూములు సుమారు 150 ఎకరాల దాకా గుర్తించారు. వీటన్నింటినీ స్వాధీనం చేసుకోవాలని కలెక్టర్ డాక్టర్ శ్రీధర్ చెరుకూరి నిర్ణయించారు.

**భావనా టౌన్‌షిప్‌పై నివేదిక..**

ఇక కమలాపురం మండలంలోని చింతకొమ్మదిన్నె మూలవంక సమీపంలోని భావనా టౌన్‌షిప్ వ్యవహారంలోనూ కలెక్టర్ మార్కు స్పష్టంగా కనిపించింది. మూలవంక పొలంలోని 692/1ఏ,1,బి,2, 718/2, 719/1,3, 720/1,2, మొదలైన సర్వే నెంబర్లలో 18.5 ఎకరాల ప్రభుత్వ భూమి ఉందని ప్రభుత్వ అధికారులు నిర్ధారించారు. దీని విలువ సుమారు 200 కోట్లకు పైబడి ఉంటుందని అధికారులు ప్రాథమిక అంచనా వేశారు. ఈభూములపై చర్యలు తీసుకునేందుకు అనువుగా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి ప్రభుత్వానికి నివేదిక పంపారు. ప్రభుత్వ భూమి దురాక్రమణకు సహకరించిన నాటి



పాతకడప చెరువును పరిశీలిస్తున్న కలెక్టర్ (ఫైల్ ఫోటో)

ప్రభుత్వ అధికారులపై క్రిమినల్ కేసులు నమోదయ్యాయి. ఈటౌన్ షిప్ వెనుక ప్రముఖ వైసీపీ నేత ఉన్నట్లు తెలిసిందే. తాజాగా కడప పట్టణ సమీపంలోని పాతకడప చెరువులో నిబంధనలకు విరుద్ధంగా లేఅవుట్ వేస్తున్నారని దూమారం రేగడంతో దానిపై స్వయంగా కలెక్టరే రంగంలోకి దిగారు. కెసి కెనాల్ - చెరువు మధ్యలో ఉన్న బఫర్‌జోన్ పరిధిలో నిబంధనలు అతిక్రమించినట్లు నిర్ధారించి నిర్మాణాలు నిలిపివేశారు.

**సజ్జల భూముల స్వాధీనానికి యత్నం?..**

వైఎస్సార్సీపీ నాయకుడు సజ్జల రామకృష్ణారెడ్డి 63.72 ఎకరాల ప్రభుత్వ భూమిని కబ్జా చేశారని కలెక్టర్ డాక్టర్ శ్రీధర్ చెరుకూరి నియమించిన టాస్క్‌ఫోర్స్ కమిటీ తేల్చిచెప్పింది. అందులో అటవీ భూమి 52.40 ఎకరాలు ఉందని నివేదికలో పేర్కొంది. ఆక్రమించిన భూముల్లోని పండ్ల తోటలకు ప్రభుత్వ రాయితీలు సైతం పొందారని వెల్లడించింది. సీకే దిన్నె గ్రామ పరిధిలోని సర్వే నంబర్ 1629లో 52.40 ఎకరాల అటవీ భూముల్ని ఎనిమిది చోట్ల ఆక్రమించి, అడవిని ధ్వంసం చేసి, పర్యావరణానికి తీవ్ర నష్టం కలగజేశారని పేర్కొంది. ఆక్రమించిన భూమి చుట్టూ ఫెన్సింగ్ వేయడంతో పాటు, ఎలాంటి అనుమతులూ లేకుండా వాటిలో ఒక అతిథి గృహం, నాలుగు గదులు నిర్మించారని తెలిపింది. ఆ భూముల్లో పండ్ల తోటలు పెంచుతున్నట్టు వెల్లడించింది. సజ్జల కుటుంబం భూ ఆక్రమణపై ప్రభుత్వానికి కమిటీ నివేదించింది. ప్రభుత్వం నుంచి అనుమతి రాగానే ఈ భూములను తిరిగి స్వాధీనం చేసుకునేందుకు జిల్లా యంత్రాంగం ప్రయత్నిస్తోంది. ఇలా జిల్లాలో భూకబ్జాలపై కలెక్టర్ డాక్టర్ శ్రీధర్ చెరుకూరి యాక్షన్ షురూ అయింది. ఇవి కొన్ని ఉదాహరణలు మాత్రం. ఇలా జిల్లా వ్యాప్తంగా నేతల భూకబ్జాలపై విచారణ కొనసాగుతోంది. ఇప్పటికే 700 ఎకరాలకుపైగా స్వాధీనం చేసుకునేందుకు అధికారులు ప్రణాళికను సిద్ధం చేశారు. కలెక్టర్ ఇదే దూకుడు మరింత కొనసాగిస్తే వేల ఎకరాల ప్రభుత్వ భూములు కబ్జాదారుల చెరనుంచి స్వాధీనం చేసుకోవచ్చు. కలెక్టర్ ఆదిశగా అడుగులేస్తారని ఆశిద్దాం!.

## ఎమ్మెల్యే ఆదినారాయణ రెడ్డి చొరవతో... టిడ్కోకు మహర్దశ..

(మొదటి పేజీ తరువాయి)
జమ్మలమడుగు ఎమ్మెల్యే ఆదినారాయణ రెడ్డి మంజూరు చేయించారు దీంతో ఇండ్లలో మౌలిక వసతులు శరవేగంగా జరుగుతున్నాయి .జూలై నెల చివరి నాటికి ఇళ్లను లబ్ధిదారులకు ఇవ్వడానికి అధికారులు అన్ని ఏర్పాట్లు చేశారు

**1550 ఇల్లు లబ్ధిదారులకు అందనున్నాయి.**

ఎర్రగుంట్ల మున్సిపల్ పరిధిలోని ఇల్లు లేని నిరుపేదల కోసం ఇల్లు నిర్మించడానికి 2017 సంవత్సరంలో అప్పటి చంద్రబాబు ప్రభుత్వం ఎర్రగుంట్ల మున్సిపాలిటీలో భూమి కొనుగోలు అప్పుడున్న ఎమ్మెల్యే ఆదినారాయణ రెడ్డి చేశారు. కానీ ఎర్రగుంట్ల మున్సిపాలిటీలో అప్పటి చంద్రబాబు ప్రభుత్వం ఇళ్ల నిర్మాణ పనులు చేపట్టలేదు తర్వాత జరిగిన సాధారణ ఎన్నికలలో 2019 లో వైఎస్ వైయస్ఆర్ ప్రభుత్వం హయాంలో అప్పటి సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి టిడ్కో ఇళ్లను పూర్తి చేయించారు. తర్వాత వచ్చిన ఎన్నికల ఫలితాల్లో కూటమి ప్రభుత్వం మరళ అధికారంలోకి వచ్చింది. దీంతో టీడ్కో ఇళ్లల్లో మౌలిక సదుపాల కోసం ప్రస్తుత జమ్మలమడుగు ఎమ్మెల్యే ఆదినారాయణ రెడ్డి సుమారు రూ.9.4 కోట్లు నిధులు మంజూరు చేయించారు . ఈ నిధులతో నీటి సదుపాయం కోసం ప్రత్యేకంగా ఓహెచ్ఆర్ ట్యాంకును నిర్మాణం చేస్తున్నారు. అంతే కాకుండా సిమెంట్ రోడ్లు ,అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణ పనులు ప్రస్తుతం వేగంగా జరుగుతున్నాయి.


**ఇళ్లు రిజిస్ట్రేషన్ ప్రక్రియ కొనసాగింపు..**

ఎర్రగుంట్ల మున్సిపల్ పరిధిలో నిర్మాణంలో ఉన్న తిట్టుకో ఇల్లా లబ్ధిదారులకు రిజిస్ట్రేషన్ ప్రక్రియ శరవేగంగా జరుగుతుంది. 1550 మంది లబ్ధిదారులను గుర్తించి మంజూరు చేయించారు ఈ ఇండ్లకు వైఎస్ఆర్ ప్రభుత్వం ఒక రూపాయితో ఉచితంగా రిజిస్ట్రేషన్ ప్రక్రియ చేపట్టింది అప్పుడు సుమారు 580 మందికి పైగా రిజిస్ట్రేషన్ చేపట్టారు .తర్వాత వచ్చిన ఎన్నికల్లో కూటమి ప్రభుత్వం అధికారంలో రాగానే ఈ ప్రక్రియను కొనసాగింపు చేశారు. ప్రస్తుతం 1550 గాను ఇప్పటివరకు 870 మంది లబ్ధిదారులకు ఇళ్లను రిజిస్ట్రేషన్ చేశారు. ఇప్పటికీ ఇంకా 680 మంది లబ్ధిదారులకు రిజిస్ట్రేషన్ చేయాల్సి ఉంది . ప్రస్తుతం రిజిస్ట్రేషన్ కార్యాలయంలో కోడింగ్ సిస్టం రావడంతో రిజిస్ట్రేషన్ ప్రక్రియ నత్తనడకన కొనసాగుతుంది.

**ఎన్టీఆర్ కాలనీకి రూ.2 కోట్ల మంజూరు ...**

అలాగే ఎర్రగుంట్ల మున్సిపల్ పరిధిలో నిర్మాణంలో ఉన్న ఎన్టీఆర్ కాలనీలోకి మౌలిక సదుపాయాల కోసం రూ.2 కోట్ల రూపాయలను జమ్మలమడుగు ఎమ్మెల్యే ఆదినారాయణ రెడ్డి మంజూరు చేయించారు. దీంతో ఈ కాలనీలో మౌలిక సదుపాయాల తాగునీటి పైపులైను రోడ్లను ఏర్పాటు చేస్తున్నారు ఇళ్ల నిర్మాణ పనులు వేగంగా జరుగుతూ ఉన్నాయి ఎస్సీ ఎస్టీ బీసీల వర్గాల వారికి ప్రస్తుతం అదనంగా డబ్బులు ఉన్నా కూడా మంజూరు చేసింది .

**జులై నాటికి లబ్ధిదారులకు టిడ్కో ఇళ్లు అందిస్తాం**
**:- మున్సిపల్ కమిషనర్.**



ఎర్రగుంట్ల మున్సిపల్ పరిధిలో నిర్మిస్తున్న టిడ్కో ఇళ్లను అన్ని సదుపాయాలు కల్పించి జులై నాటికి లబ్ధిదారులకు అందజేస్తామని మున్సిపల్ కమిషనర్ శేష ఫణి తెలియజేశారు. ప్రస్తుతం కాలనీలో తాగునీటి కోసం ప్రత్యేకంగా ఓహెచ్ఆర్ ట్యాంక్ ను నిర్మిస్తున్నామన్నారు పనులు శరవేగంగా జరుగుతున్నాయన్నారు అంతేగాక లబ్ధిదారుల ఇళ్ల రిజిస్ట్రేషన్ ప్రక్రియ కూడా వేగంగా జరుగుతుందని త్వరలోనే రిజిస్ట్రేషన్ పత్రాలతో ఎమ్మెల్యే ఆదినారాయణ రెడ్డి ఆదేశాల మేరకు జూలై నాటికి ఇళ్లను లబ్ధిదారులందరికు ఇళ్లను అందజేస్తామన్నారు.

# జడ్పీ సర్వ సభ్య సమావేశము 15వ తేదీకి వాయిదా

**కడప, మేజర్‌న్యూస్ :** ప్రజా పరిషత్ కడప, ఉమ్మడి వై.యస్.ఆర్. జిల్లాలో మే 08వ తేదిన నిర్ణయింపబడిన జిల్లా ప్రజా పరిషత్, సాదారణ సర్వ సభ్య సమావేశము అదే రోజున రాష్ట్ర క్యాబినెట్ సమావేశము ఉండడంవల్ల మే 15వ తేదిన ఉదయము 10.00 గంటల నుండి జిల్లా ప్రజా పరిషత్తు సమావేశ మందిరము, కడప నందు జరుపుటకు మార్పు చేసినారు. కావున ఉమ్మడి వై.యస్.ఆర్. జిల్లా లోని జిల్లా పరిషత్ ప్రాదేశిక నియోజక వర్గ సభ్యులు, వై.యస్.ఆర్., అన్నమయ్య జిల్లా అధికారులు ఉదయము 10.00 గంటల నుండి జిల్లా ప్రజా పరిషత్ సమావేశ మందిరము, కడప నందు నిర్వహించబడు సాధారణ సర్వ సభ్య సమావేశమునకు హాజరు కావలసినదిగా పత్రికా ముఖముగా కోరడమైందన్నారు.

# ముమ్మరంగా మహానాడు ఏర్పాట్లు



**కడప రూరల్, మేజర్‌న్యూస్:** ఈనెల 27 నుండి మూడు రోజుల పాటు మహానాడు కార్యక్రమ నిర్వహణకు జంగిల్ క్లియరెన్స్ ముమ్మరంగా జరుగుతుంది. పనులను టిడిపి రాష్ట్ర పొలిట్ బ్యూరో సభ్యులు శ్రీనివాసరెడ్డి, గౌడ కార్పొరేషన్ చైర్మన్ వెంకట గురుమూర్తి, రాష్ట్ర నాయకులు గోవర్ధన్, హరి ప్రసాద్, తోకోట వీర క్షత్రియ సాధికార కమిటీ రాష్ట్ర అధ్యక్షులు మడక చక్రధర్లు మంగళవారం పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా గోవర్ధన్, హరిప్రసాదులు మాట్లాడుతూ పార్టీ 43 సంవత్సరాల చరిత్రలో మొదటిసారి కడప జిల్లాలో మహానాడు కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడంతో జిల్లా నాయకులు ప్రతిష్టాత్మకంగా తీసుకుని అంగరంగ వైభవంగా మహానాడు కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారని చెప్పారు. ఏర్పాట్లు పరిశీలిస్తే గతంలో జరిగిన మహానాడులకంటే మరింత ఘనంగా జరగడం ఖాయమని సంతోషాన్ని వ్యక్తపరిచారు.

# బాల్య వివాహాలు చట్ట రీత్యా నేరం

## సిడిపిఓ ముంతాజ్ బేగం



**ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్:** బాల్య వివాహాలు చట్ట రీత్యా నేరమని సిడిపిఓ ముంతాజ్ బేగం తెలిపారు. మంగళవారం పోట్లదుర్తి అంగన్వాడీ కేంద్రం నందు కిషోరి వికాసం వేసవి శిక్షణ కార్యక్రమంలో భాగంగా బాలికలకు ఋతుస్రావం పరిశుభ్రత, బాల్య వివాహాలు వాటి వలన వచ్చే దుష్పరిమానాల గురించి అవగాహనా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ముందుగా వైద్యాధికారి డాక్టర్ జ్యోష్ణ ఋతుస్రావం పరిశుభ్రత గురించి మాట్లాడుతూ ఋతుక్రమ పరిశుభ్రత నిర్వహణ బాలికల గౌరవానికి శ్రేయస్సుకు చాలా ముఖ్యమైనదని, బాలికలందరు ఋతుక్రమ సమయంలో ఇంట్లోనే ఉండకుండా బడికి హాజరు కావాలంటే వారికి ఋతుక్రమం గురించి తప్పకుండా తెలియాలని, పరిశుభ్రమైన నాప్ కిన్ లు వాడుకోవాలని, చేతులను సబ్బుతో శుభ్రం చేసుకోవాలని, మంచి పోషకాహారం తీసుకోవాలని తెలిపారు. అనంతరం సిడిపిఓ ముంతాజ్ బేగం హెల్త్ ఎడ్యుకేటర్ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ బాల్యవివాహాలు వాటివలన జరిగే దుష్పరిమానాల గురించి మాట్లాడుతూ 18 సంవత్సరాలు నిండని వ్యక్తులందరు బాలలే అని, బాల్య వివాహం వధూవరులలో ఏ ఒక్కరైనా నిర్దేశించిన వయస్సు కంటే తక్కువ వయస్సు అంటే అమ్మాయికి 18 సంవత్సరాలు, అబ్బాయికి 21 సంవత్సరాలు పూర్తి కాకుండా వివాహం చేస్తే దానిని బాల్య వివాహం అంటారని, ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్ లో బాలికల సగటు వివాహ వయస్సు 15 సంవత్సరాలుగా ఉందని, బాల్య వివాహాలు చట్ట రీత్యా నేరమని, బాల్య వివాహల వల్ల కలిగే దుష్ఫలితాల్లో అత్యంత ప్రమాదకరమైనడి చిన్న వయస్సులో గర్భం దాల్చడం అని, బాల్య వివాహలని నిర్మూలించాలంటే తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలని, పిల్లల తల్లిదండ్రులకు నమ్మకాన్ని కల్పించాలని, ఎక్కడైనా బాల్య వివాహాలు జరుగుతుంటే మీ గ్రామంలోని పంచాయతీ సెక్రటరీ, అంగన్వాడీ లేదా ఏ యన్ యం గారికి తెలిచేయాలనీ, చైల్డ్ హెల్ప్ లైన్ నెంబర్ 1098 కూడా కాల్ చేసి చెప్పవచ్చునని తెలిపారు. ఈ కార్యక్రమంలో హెచ్ఇఓ రవి శంకర్ రాజు, సూపర్ వైజర్ ఉమా రాణి, ఏయన్‌యం, ఆశ, అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# జ్వరం వచ్చిన ప్రతి ఒక్కరికి రక్త పరీక్షలు చేయించాలి




**వేంపల్లె, మేజర్‌న్యూస్:** జ్వరం వచ్చిన ప్రతి ఒక్కరికి రక్త పూతలో తప్పనిసరిగా చేయించాలని ఆశా డే కార్యక్రమము వైద్యాధికారి డాక్టర్: పృధ్వి కుమార్ రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం తాళ్లపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆరోగ్య కార్యకర్తలకు, ఆశా కార్యకర్తలకు ఫ్రైడే-డ్రైడే ప్రాముఖ్యత గురించి మలేరియా, డెంగ్యూ వ్యాదుల గురించి అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమములో వైద్యాధికారి డాక్టర్:పృధ్వి కుమార్ రెడ్డి మాట్లాడుతూ ఆరోగ్య కార్యకర్తలకు మలేరియా రక్తపూతల టార్గెట్ ను ప్రతి ఆరోగ్య కార్యకర్త పూర్తి చెయ్యాలని,ప్రతి బుధువారం, ప్రతి శనివారం రక్తపూతలు ల్యాబ్ కు ఇవ్వాలని తెలిపారు. అన్ని,గ్రామాలలో ప్రజలకు దోమకాటు వల్ల వచ్చు వ్యాధుల గురించి అవగాహన కల్పించాలని అన్నారు. అనంతరం సబ్ యూనిట్ అధికారి సిద్దయ్య మాట్లడుతూ ప్రతి శుక్రవారం సచివాలయం పరిధిలోని ఆరోగ్య కార్యకర్తలు, ఆశా కార్యకర్తలు, సచివాలయం సిబ్బంది ఇంటింటా ఫీవర్ సర్వే, లార్వా సర్వే నిర్వహించాలని, మరియు దోమలు పెరుగుదలకు కారణమైన నీటి నిల్వలను తొలగించాలన్నారు. అలాగే ప్రజలకు గ్రూప్ మీటింగ్ లు పెట్టి, దోమ లార్వాను ప్రజలకు చూపించి దోమ కాటు వల్ల మలేరియా, డెంగ్యూ, చికెన్ గునియా, బోధ వ్యాది. మెదడు వాపు వ్యాది వస్తాయి అని ప్రజలకు తెలియజేయాలన్నారు.ఈ కార్యక్రమములో హెల్త్ ఎడ్యుకేటర్, షఫీ వున్నిస బేగం.సి.హెచ్.ఓ వెంకటరత్నం, యం.పి.హెచ్.ఈ.ఓ. బాబా ఫక్రుద్దీన్. సూపర్ వైజర్ లు వెంకట లక్ష్మమ్మ, అరుణ దేవి, ల్యాబ్ టెక్నీషియన్ హరి ప్రసాద్, పాల్గొన్నారు.

# దోమకాటు ఆరోగ్యానికి చేటు



**వేముల, మేజర్‌న్యూస్:** వేముల మండలంలోని స్థానిక వేముల ప్రాథమిక అరోగ్య కేంద్రంలో ఆశా డే కార్యక్రమములో భాగంగా ఆరోగ్య కార్యకర్తలకు, ఆశా కార్యకర్తలకు ఫ్రైడే-డ్రైడే ప్రాముఖ్యత గురించి మలేరియా, డెంగ్యూ వ్యాదుల పైన అవగాహన కార్యక్రమం ను మంగళవారం చేపట్టారు. ఈ కార్యక్రమములో సబ్ యూనిట్ అధికారి సిద్దయ్య మాట్లాడుతూ ఆరోగ్య కార్యకర్తలు మలేరియా రక్తపూతల టార్గెట్ ను ప్రతి ఆరోగ్య కార్యకర్త పూర్తి చెయ్యాలని,ప్రతి బుధవారం, ప్రతి శనివారం రక్తపూతలు ల్యాబ్ కు ఇవ్వాలి అని,గ్రామాలలో ప్రజలకు దోమకాటు వల్ల వచ్చు వ్యాధుల గురించి అవగాహన కల్పించాలని ప్రతి శుక్రవారం సచివాలయం పరిధిలోని ఆరోగ్య కార్యకర్తలు, ఆశా కార్యకర్తలు, సచివాలయం సిబ్బంది ఇంటింటా ఫీవర్ సర్వే, లార్వా సర్వే నిర్వహించాలని, దోమలు పెరుగుదలకు కారణమైన నీటి నిల్వలను తొలగించాలి అని ప్రజలకు తెలియజేయాలి అని సిద్దయ్య అన్నారు. ఈ కార్యక్రమములో సి.హెచ్.ఓ రెడ్డెమ్మ, సూపర్ వైజర్ రమేష్, విజయలక్ష్మి పాల్గొన్నారు.

# మిస్సింగ్ కేసు నమోదు



**రాజుపాళెం, మేజర్‌న్యూస్:** మండల పరిధిలోని వెంగళాయపల్లె గ్రామానికి చెందిన పారమాంచాల సుబ్బరాయుడు(37) అనే వ్యక్తి కనిపించడం లేదని అతని భార్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు రాజుపాళెంఎస్ఐకె. వెంకటరమణ మంగళవారంమిస్సింగ్ కేసు నమోదు చేశారు వ్యవసాయం చేసుకుంటూ జీవనం సాగిస్తున్న సుబ్బరాయుడు సోమవారం నుంచి కనిపించడం లేదని అతని భార్య సుభాన్ బి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్ ఐ తెలిపారు.

# అన్నారెడ్డి పేరమ్మ నేత్రదానం

## ఇద్దరు అంధులకు చూపు



**వేముల మేజర్‌న్యూస్:** వేముల మండలం లోని స్థానిక చింతల జూటూరు గ్రామానికి చెందిన అన్నారెడ్డి పేరమ్మ (80 సంవత్సరాలు) మరణించడంతో ఆమె కుమారులు లక్ష్మిరెడ్డి, నిరంజన్ రెడ్డి, విశ్వేశ్వర రెడ్డి, కుమార్తె శివకుమారిలు నేత్రదానానికి అంగీకరిస్తూ జిల్లా అంధత్వ నివారణ సంస్థ మరియు స్నేహిత అమృత హస్తం సేవా సమితి అధ్యక్షులు రాజులకు సమాచారం ఇవ్వడంతో టెక్నీషియన్ హరీష్‌తో కలిసి మృతురాలి గ్రామానికి వెళ్లి పార్థివ దేహం నుండి కార్నియాలను సేకరించి హైద్రాబాద్ లోని డాక్టర్ అగర్వాల్ నేత్రనిధి కి పంపడం జరిగింది. ఈ సందర్భంగా స్నేహిత అమృత హస్తం సేవా సమితి అధ్యక్షులు రాజు మాట్లాడుతూ మనిషి మరణానంతరం మట్టిలో కలిసి పోయే నేత్రాలు దానం చేసేందుకు ప్రతి కుటుంబం ముందుకు రావాలని, అంధులకు చూపు ఇచ్చి అంధ రహిత సమాజ నిర్మాణం కొరకు కుటుంబం లోని వ్యక్తి లేదా సన్నిహితులు మరణించిన నేత్రదానం చేసేందుకు మమ్మల్ని సంప్రదించి ఈ నేత్రదాన బృహత్కార్యం ప్రతి ఒక్కరు ప్రోత్సహించాలి ఆయన కోరారు. ఈ సందర్భంగా నేత్రదానానికి అంగీకరించిన కుటుంబ సభ్యులకు బంధువులు, సన్నిహితులు, సేవా సమితి బృందం కృతజ్ఞత అభినందనలు తెలిపారు.

# లైంగిక వేధింపులతో "బుస కొట్టిన"నాగరాజు

## విద్యార్థిని ఫిర్యాదు. - చర్యలు తీసుకుని తక్షణం వై.వి.యు. నుంచి పంపించాలి: టి.ఎన్ఎస్ఎఫ్ డిమాండ్..



**పెండ్లిమర్రి,, మేజర్‌న్యూస్ :** వై.వి.యు. బయో కెమిస్ట్రీ విభాగం అకడమిక్ కన్సల్టెంట్ నాగరాజు రెండవ సంవత్సరం బయో కెమిస్ట్రీ విద్యార్థినిపై లైంగిక వేధింపులకు పాల్పడ్డట్లు ప్రాజెక్టు సమర్పించడానికి విద్యార్థిని ల్యాబ్‌కి వెళ్ళగా అశ్లీల పద జాలంతో మాట్లాడుతూ బాహ్య జననేంద్రియ అవయవాలను స్పృశిస్తూ అసభ్యకరంగా ప్రవర్తించాడని, ఆ విద్యార్థిని ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేసిందని , ముఖ్యంగా పర్యవేక్షణ లోపం వలన జరిగిన ఈ ఘటనకు హెచ్.ఓ.డి. రామచంద్రారెడ్డి బాధ్యత వహిస్తూ తమ పదవి నుండి తప్పుకోవాలని,, అకడమిక్ కన్సల్టెంట్ నాగరాజును వెంటనే తప్పించాలని, విద్యార్థులతో మూడు పూటలా ఆహార పదార్థాలను తెప్పించుకుంటూ ,,ప్రాజెక్టు సమర్పణ సమయంలో విద్యార్థుల నుండి లంచాలు కూడా తీసుకుంటున్నట్లు ఆరోపణలు ఉన్నాయని టీఎన్ఎస్ఎఫ్ ఆరోపించింది. విద్యార్థుల సంక్షేమం, భవిష్యత్తుకు అండగా ఉండవలసిన ఉపాధ్యాయుడు ఇలా లంచాలకు,, లైంగిక వేధింపులకు పాల్పడటం క్షమించరాని నేరం అని విద్యార్థుల నుంచి వసూలు చేసిన డబ్బులు తిరిగి విద్యార్థులకు ఇప్పించాలని, నాగరాజు పై తక్షణం విచారణ జరిపించి అతనిపై క్రిమినల్ కేసు నమోదు చేయాలని టీఎన్ఎస్ఎఫ్ ఆరోపించింది.

# పుష్పగిరి ఆలయానికి రూ7.59 లక్షల ఆదాయం..

**వల్లూరు మేజర్‌న్యూస్ :** ప్రసిద్ధి గాంచిన పుణ్యక్షేత్రమైన పుష్పగిరిలో వెలిసిన శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి బ్రహ్మోత్సవాల సందర్భంగా దేవస్థానానికి మంగళవారం నిర్వహించిన హుండీ లెక్కింపు ద్వారారూ7.59,762 లక్షల ఆదాయం లభించినట్లు ఆలయఈవో శ్రీనివాసులు తెలిపారు, స్వామివారి బ్రహ్మోత్సవాల సందర్భంగా సేవా టికెట్ల ద్వారా రూ 69,750 వేలు, అన్నదానం చందాలు రూ78,285 వేలు, శాశ్విత హుండీలలెక్కింపు ద్వారా రూ6,11,462 లక్షలు ఆదాయం వచ్చిందన్నారు, ఈ హుండీ లెక్కింపు కార్యక్రమంలో జిల్లా దేవదాయ శాఖ అసిస్టెంట్ కమిషనర్ మల్లికార్జున ప్రసాద్, ఆలయ ధర్మకర్త దుగ్గిరెడ్డి వెంకటసుబ్బారెడ్డి, యనమల కృష్ణయ్య, వల్లూరు పోలీసులు, ఎండోమెంట్ సిబ్బంది, దేవాదాయ శాఖ శాఖ సిబ్బంది, ఆలయ అర్చకులు తదితరులు పాల్గొన్నారు..

## మహానాడు పనులను పరిశీలించిన ఎమ్మెల్యే పుత్రా చైతన్య రెడ్డి



కడప ప్రతినిధి - మేజర్‌న్యూస్ : కమలాపురం నియోజకవర్గం చింతకొమ్మదిన్నె మండలం పబ్బాపురం పొలంలో నిర్వహించనున్న తెలుగుదేశం పార్టీ మహానాడు కార్యక్రమం భూమి చదును పనులను ఎమ్మెల్యే పుత్రా కృష్ణ చైతన్య రెడ్డి మంగళవారం పరిశీలించారు. దాదాపు 140 ఎకరాలు మహానాడు సభ కోసం జేసీబీ లతో కంపచెట్లు తొలగించడం, దోజర్లతో గుంటలు మిట్టలు లేకుండా చదును చేస్తున్నారు. కూలీలతో చిన్న చిన్న కంప లను తొలగిస్తూ - ఏరివేత కార్యక్రమం చేపట్టారు. ఈ పనులను ఎమ్మెల్యే పుత్రా కృష్ణ చైతన్య రెడ్డి దగ్గరుండి భూమి చదును పనుల్లో పాల్గొన్నారు. పనులు చేస్తున్న యంత్రాల నిర్వాహకులకు మన సూచనలు చేస్తూ పనులు వేగంగా జరిగేందుకు చర్యలు తీసుకుంటున్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు ఎస్ గోవర్ధన్ రెడ్డి కూడా పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ఐ అవుట్, కాంగ్రెస్ వై కూడా అవుటే

### ప్రభుత్వవిప్,ఎమ్మెల్యే ఆదినారాయణ రెడ్డి



జమ్మలమడుగు మేజర్‌న్యూస్:రాష్ట్రంలో ఇప్పటికే కాంగ్రెస్ ఐ కనుమరుగైందని త్వరలో కాంగ్రెస్ వై అంటే వైకాపా కనుమరుగవుతుందని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆదినారాయణ రెడ్డి వ్యాఖ్యానించారు. జమ్మలమడుగులోని శ్రీ నారాపుర వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాల ఏర్పాట్లపై మంగళవారం అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఆలయ అర్చకులు, కూటమి నాయకులు ఘనంగా స్వాగతం పలికారు. మునుపెన్నడూ లేనివిధంగా నారాపుర వార్షిక బ్రహ్మోత్సవాలు వైభవంగా నిర్వహిస్తామన్నారు.తాము కౌరవులు కాదని...తాము గౌరవంగా పనిచేసే వారమని కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షురాలు షర్మిల ఉద్దేశించి మాట్లాడారు. ఆమె గాంధారి... ఆమె సోది చెబితే కుదరదన్నారు. మీ చిన్నాన్నను చంపినది కనుక్కోలేక వైయస్ కుటుంబానికి చెందిన విజయమ్మతో పాటు ఏడుగురు మహిళలు నిందలు మోపారన్నారు. పాము తన పిల్లల్ని తానే తిన్నట్లుగా వివేకానంద రెడ్డిని ఆ కుటుంబానికి చెందిన వారే హత్య చేశారని సొంతవాళ్లను చంపుకోవడాన్ని ఆమ్ని ఓరస్ అంటారని చెప్పారు.దాడుల్ని ఎదుర్కోవడంపై అన్ని రాష్ట్రాల్లో రేపు మాక్ డ్రిల్ నిర్వహిస్తున్నారని ప్రజలు కూడా పత్రికలు చదివి సురక్షితంగా ఎలా ఉండాలో అవగాహన పెంచుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో డిఎస్పి వెంకటేశ్వరరావు, ఎమ్మార్వో శ్రీనివాస్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ వెంకట్రామిరెడ్డి, రూరల్ సీఐ గోపాల్ రెడ్డి, విద్యుత్ అధికారులు మరియు మార్కెట్ యార్డ్ చైర్మన్ నాగేశ్వర్ రెడ్డి, గోన పురుషోత్తం రెడ్డి కూటమి నాయకులు కార్యకర్తలు మొదలగువారు పాల్గొన్నారు.

## నంది వాహనంపై భక్తులకు దర్శనమిచ్చిన గోవిందమాంబ శ్రీ వీరబ్రహ్మేంద్రస్వామి




బ్రహ్మంగారి మఠం, మేజర్‌న్యూస్: ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన ప్రముఖ పుణ్యక్షేత్రమైన జగద్గురు శ్రీశ్రీశ్రీ మద్విరాట్ పోతులూరి వీర బ్రహ్మేంద్ర స్వాములవారి 332వ ఆరాధన గురు పూజ మహోత్సవాల సందర్భంగా రెండవ రోజు నందివాహనం పైన గోవింద మాంబా సమేత శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వాముల వారు భక్తులకు దర్శనమిచ్చారు ప్రాతః కాలం నుండి సుప్రభాత సేవలతో,అభిషేక పూజలతో కుంకుమార్చనతో విశేషమైనటువంటి పూజా కార్యక్రమాలతో ప్రారంభం కాక వివిధ రాష్ట్రాల నుంచి వచ్చిన భక్తులకు ఆలయ ఫిట్ పర్సన్ శంకర్ బాలాజీ మేనేజర్ ఈశ్వరయ్య చారి ఆధ్వర్యంలో ఆలయం చుట్టూ ప్రత్యేక విద్యుత్ అలంకారాలతో ప్రత్యేక ఆకర్షణ చేయగా వేసవిని దృష్టిలో ఉంచుకొని కలువ పందిళ్లను ప్రత్యేక వసతులను ఏర్పాటు చేశారు అనంతరం సాంస్కృతిక కార్యక్రమాల్లో దువ్వూరు కోలాటం బృందంచే కోలాటక కార్యక్రమాన్ని అనంతరం పాల రామాంజనేయులు భాగవతవారిచే హరికథ కాలక్షేపాన్ని ఏర్పాటు చేశారు ఉదయకాలం నుండి స్వామివారి దర్శనానికి భక్తులు పోటెత్తడంతో ప్రత్యేక క్యూ లైన్ ఏర్పాటుచేసి భక్తులకు దర్శనా భాగ్యాన్ని కల్పించారు ఎటువంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా పటిష్టమైనటువంటి పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు

# ట్రిపుల్ ఐటీలో విద్యార్థులు ధర్నా


### ఫీజులు చెల్లించక పోతే సర్టిఫికెట్లు ఇవ్వమని చెప్పిన అధికారులు

### రూ లక్షలాది రూపాయలు ఎక్కడి నుండి తేవాలంటున్న విద్యార్థులు



వేంపల్లె మేజర్‌న్యూస్: ఆర్జీయూకేటీ పరిధిలోని ఇడుపులపాయ ఆర్కేవ్యాలీ ట్రిపుల్ ఐటీ క్యాంపస్ లో విద్యార్థులు మంగళవారం ధర్నాకు దిగారు. ఆర్కేవ్యాలీ ట్రిపుల్ ఐటీలో ఇంజనీరింగ్ ఫైనల్ ఇయర్ చదువుతున్న విద్యార్థులు అధికారులు చెప్పిన ఫీజులు తాము చెల్లించాలేమని ఆందోళన వ్యక్తం చేశారు. ఇడుపులపాయలో నిర్వహించే ఆర్కేవ్యాలీ, ఒంగోలు ట్రీపుల్ ఐటీ విద్యార్థులు దాదాపు 8 వేల మంది విద్యను అభ్యసిస్తున్నారు. ఈ నేపథ్యంలో ఇంజనీరింగ్ ఫైనల్ ఇయర్ విద్యార్థులకు సెమిష్టర్ 2 పరీక్షలు అయి పోయాయి. 4 రోజుల్లోగా క్యాంపస్ నుండి వెళ్లి పోవాలని విద్యార్థులను అధికారులు సూచించారు. ఈ క్రమంలో క్యాంపస్ ఇంటర్వ్యూల్లో ఉద్యోగాలకు ఎంపిక్కైన విద్యార్థులు తమకు తొందరలో సర్టిఫికెట్లు ఇవ్వాలని కోరగా ఫీజులు బకాయిలు మొత్తం చెల్లిస్తేనే సర్టిఫికెట్లు ఇస్తామని చెప్పడంతో ఆందోళనకు గురి అయినట్లు విద్యార్థులు తెలిపారు. గత ప్రభుత్వంలో పియుసి 1,2 విద్యార్థులకు రూ 36 వేలు చొప్పున ఏడాదికి రూ 72 వేలు , ఇంజనీరింగ్ 1,2,3,4 విద్యార్థులకు రూ ఏడాదికి రూ 40 వేలు చొప్పున రూ 1.20 వేలు కట్టాలని అధికారులు ఆదేశాలు జారీ చేశారు. అయితే 2022 వరకు గత ప్రభుత్వం ఫీజు ఫీజు రియంబర్స్ మెంట్ విద్యార్థుల తల్లిదండ్రుల ఖాతాలోనే జమ చేసింది. తర్వాత అనివార్య కారణాల వల్ల ఫీజు రియంబర్స్ మెంట్ చెల్లించలేదు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఫీజు బకాయిలను కళాశాలకే నేరుగా జమ చేస్తామని హామీ ఇవ్వడం జరిగింది. అయితే ఇంత వరకు ఫీజు రియంబర్స్ మెంట్ బకాయిలు చెల్లించక పోవడంతో సర్టిఫికెట్లు కావాలంటే పూర్తి బకాయిలు విద్యార్థులు చెల్లిస్తేనే ఇస్తామని ట్రిపుల్ ఐటీ అధికారులు విద్యార్థులకు చెప్పడంతో ధర్నాకు విద్యార్థులు దిగారు. ధర్న చేస్తున్న విద్యార్థుల వద్దకు పరిపాలన అధికారి డాక్టర్ రవికుమార్ వెళ్లి డైరెక్టర్ శెలవులో ఉన్నాడని మీరు ఏదైనా మాట్లాడాలి అనుకొంటే నేడు బుధవారం డైరెక్టర్ ను కలిసి సమస్యను పరిష్కరించుకోవాలని కోరారు. ప్రతి ఎడాది ఎంత బకాయిలు చెల్లించాలని విద్యార్థులు ట్రిపుల్ ఐటీ ఉన్నతాధికారులకు మైయిల్ పంపిన అధికారుల నుండి ఎలాంటి స్పందన లేదని విద్యార్థులు వాపోయారు. ఇప్పుడు ఒక్క సారిగా సర్టిఫికెట్లు కావాలంటే లక్షలాది రూపాయలు చెల్లించమంటే ఎక్కడ నుండి తేవాలని విద్యార్థులు వాపోతున్నారు. ట్రిపుల్ ఐటీలో చదివే విద్యార్థులు అందరూ నిరుపేద కుటుంబాల నుండి వచ్చిన వారేనని లక్షలు చెల్లించాలంటే చాలా ఇబ్బందులు పడాల్సి వస్తుందని విద్యార్థులు అంటున్నారు. ఫీజులపై రాష్ట్ర ఉన్నత విద్యాశాఖ అధికారులు స్పందించి ట్రిపుల్ ఐటిలో చదివిన విద్యార్థులు సర్టిఫికెట్లు ఇచ్చే విధంగా చర్యలు విద్యార్థులు కోరారు.

## బ్యాంకులో అన్యాయాలు




### ఉపాధి హామీ అమౌంట్లను మోసం చేస్తున్న - బిజినెస్ కరస్పాండెంట్ (బి.సి.)


### పట్టించుకోని బ్యాంక్ మేనేజర్ - తెలియక నలుగుతున్న పేద ప్రజలు..

వల్లూరు మేజర్‌న్యూస్ : కడప జిల్లా వల్లూరు మండలంలోని గణేష్‌పురంలో ఉన్న ఒకే ఒక్క బ్యాంకు వేలాదిమంది ప్రజలకు ఆర్థిక సేవల కేంద్రమైంది. ఈ బ్యాంకు ఆధీనంలో గోటూరు, అంబవరం, కొప్పోలి ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన బిజినెస్ కరస్పాండెంట్ (బి.సి.) పాయింట్లు స్థానికులకు అందుబాటులో ఉండాలని ఏర్పాటయినప్పటికీ, వల్లూరు లో ఉన్న కొప్పోలి బిజినెస్ కరస్పాండెంట్ (బి.సి.) ప్రజలను మోసగిస్తూ పేదప్రజల దగ్గర దోచుకుంటున్నాడని ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి, ప్రతి 15 రోజులకు ఉపాధి హామీ పథకం పనుల ద్వారా వచ్చిన డబ్బులు అకౌంట్‌లో పడిందా లేదా అని చెక్ చేసేందుకు వచ్చే పేద ప్రజలతో, చదువురాని మహిళలతో బి.సి. అక్రమాలు చేస్తూ, డబ్బులు తీసుకొని తారుమారుగా డిపాజిట్ చేస్తున్నాడు. ఎలాంటి ఆధారాలు లేకుండా వారి అమాయకత్వాన్ని ఆసరాగా తీసుకుంటూ, ప్రభుత్వ పథకాలను స్వలాభానికి వాడుకుంటున్నాడనే ఆరోపణలు వినిపిస్తున్నాయి, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పేద ప్రజల కొరకు వలసలు పోకుండా వారి గ్రామాల్లోనే సంపాదికులు కావాలన్నా లక్ష్యంతో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా పనులు కల్పిస్తూ ప్రజలను ఆదుకోవడం జరుగుతుంది, కానీ చదువు రాని పేద ప్రజల అమాయకత్వాన్ని ఆసరాగా తీసుకుంటూ పేదల కష్టాన్ని వారి డబ్బులను మోసం బ్యాంకర్లే చేస్తున్నట్లు సమాచారం, ఇందుకు సపోర్టుగా ఉండాల్సిన బ్యాంక్ మేనేజర్ బాధ్యతల్ని విస్మరించి, ప్రశ్నించిన ప్రజలపై దురుసుగా ప్రవర్తిస్తూ, ఏమైనా చేసుకో, ఎవరికి కావాలంటే వారికీ చెప్పుకో అటూ ధృష్టిగోచరమైన పదజాలంతో స్పందిస్తున్నట్టు స్థానికులు వాపోతున్నారు, మహిళలు డబ్బులు అడిగితే హేళనగా మాట్లాడటం, అవసరమేంటని ప్రశ్నించడం సామాన్యంగా మారిపోయిందని పలు మహిళా సంఘాలు చెబుతున్నాయి, దీనిగురించి ప్రజలు బ్యాంక్ మేనేజర్‌ను ప్రశ్నించి నప్పుడు అతను, 'బి.సి.పై పలు కంప్లైంట్లు ఉన్నాయి, నువ్వు ఏమైనా కంప్లైంట్ ఇవ్వు నేను చూస్తా" అంటూ బాధ్యత తీసుకోవడానికి నిరాకరిస్తున్నాడు, పేద ప్రజలతో ఇలా తక్కువచేసి ప్రవర్తించడం ఏ మాత్రం న్యాయమా అని స్థానికులు ప్రశ్నిస్తున్నారు.

పైగా తనను ఒక వర్గానికి చెందినవాడిగా పేర్కొంటూ కొంతమందిని బెదిరిస్తున్నాడన్న ఆరోపణలు కూడా వినిపిస్తున్నాయి, ప్రజలు డబ్బులు కోల్పోయి బాధపడుతున్నప్పటికీ, తాము ఏమి మాట్లాడినా మళ్లీ అదే బ్యాంకులోకి తిరిగి వెళ్లాల్సిన పరిస్థితి కారణంగా నిస్సహాయతలోకి నెట్టబడ్డారు, అదే అనకువగా తీసుకొని ప్రజలను దురుసుగా మాట్లాడుతున్న మేనేజర్, ఈ వ్యవహారంపై స్థానిక మండల పరిషత్ డెవలప్మెంట్ ఆఫీసర్ (ఎంపీడీఓ ), ఏపీఓ లు, రీజనల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, సుదీర్ఘ విచారణ జరిపి, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని, ప్రజలకు సేవ చేసేలా నిజమైన అధికారులను నియమించాలని మండల ప్రజల కోరుతున్నారు.

## డిసిసి బ్యాంక్ చైర్మన్ సూర్యనారాయణ రెడ్డికి మర్యాదపూర్వకంగా కలిసిన ఆర్య వైశ్యులు

### ఘనంగా శాలువాతోసన్మానించిన ఆర్యవైశ్యులు..



బద్వేల్, మేజర్‌న్యూస్ : కడప జిల్లా డిసిసి బ్యాంక్ చైర్మన్ గా నియమితులైన మంచూరు సూర్యనారాయణ రెడ్డి ని మంగళవారం సాయంత్రం ఆర్యవైశ్య ప్రముఖులు సురేష్ లాడ్జి అధినేత తుమ్మలపెంట సురేష్ బాబు, కృష్ణ కట్ పీసెస్ వస్త్ర దుకాణం అధినేత తులసి వెంకట శివ నారాయణ, నిమ్మకాయల శ్రీరాముల రెడ్డి, సీనియర్ పత్రికా విలేకరి వల్లెం కొండు వెంకటరమణ, నాగేంద్ర స్టూడియో అధినేత మెంటా వెంకట నాగేంద్ర తో పాటు పలువురు మర్యాదపూర్వకంగా బద్వేల్ ఎన్జీవో కాలనీలో ఉన్న ఆయన కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి స్వీట్ తినిపించి వారికి అభినందనలు తెలియజేశారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లాలో నిరుపేదలైనటువంటి ఆర్యవైశ్యులు చాలామంది ఉన్నారని బ్యాంకుల నందు సరైన రుణాలు అందగా అధిక వడ్డీల రూపంలో నగదును అప్పు తెచ్చుకొని తీవ్ర ఇబ్బందులు గురవుతున్నారని అటువంటి వారిని గుర్తించి వారికి మీ సహాయ సహకారాలు అందించాలని వారు అభ్యర్థించారు. నిరుపేదలైన ఆర్యవైశ్యులవారి వ్యాపార అభివృద్ధి కొరకై సాధ్యమైనంతవరకు తమ వంతు బాధ్యతగా వారికి సహాయ సహకారాలు అందజేస్తామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో అరవ శ్రీనివాసులు రెడ్డి, శివ సాయి ఈవెంట్ సాయి అమ్మ సెల్ పాయింట్ బండారు సురేష్ బాబు పలువురు పాల్గొన్నారు.

## నేడు అమ్మవారి శాలలో వాసవి జయంతి వేడుకలు

### ఆర్యవైశ్య కమిటీ అధ్యక్షులు ఆరవేటి సుబ్బారావు


### ఆలయ అర్చకులు లక్ష్మీ నరసింహామూర్తి శర్మ



దువ్వూరు, మేజర్ న్యూస్ : మండల కేంద్రమైన దువ్వూరులోని శ్రీ కన్యకా పరమే శ్వరి దేవి ఆలయంలో వాసవి మాత జయంతి వేడుకలు ఘనంగా నిర్వహిస్తున్నట్లు ఆర్యవైశ్య కమిటీ అధ్యక్షులు అరవేటి సుబ్బారావు, ఆలయ అర్చకులు లక్ష్మి నరసింహ మూర్తి శర్మ తెలిపారు. మంగళవారం వారు మాట్లాడుతూ బుధవారం ఉదయం ఏడు గంటల నుంచి అమ్మవారికి, ప్రత్యేక పూజలు, అభిషేకములు నిర్వహిస్తారని తెలిపారు. ప్రత్యేక అలంకరణలతో భక్తులకు దర్శనం ఏర్పాట్లు చేశారు. మండలం లోని భక్తులందరూ వచ్చి స్వామివారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించవలసినదిగా వారు తెలిపారు.

## మాలెపాడులోని దేవాలయాలు భూములు కాపాడండి

### దేవదాయశాఖ అధికారికి వినతి



ఎర్రగుంట్ల రూరల్ మేజర్ న్యూస్ : ఎర్రగుంట్ల మండలం, మాలపాడు గ్రామంలో గోపాలస్వామి, శివాలయం మరియు చెన్న కృష్ణస్వామి దేవాలయాలకు చెందిన సుమారు 84 ఎకరాల దేవాదాయ భూములు అక్రమంగా పంటల సాగుకు వినియోగించబడుతున్న విషయం వెలుగులోకి వచ్చింది. కొంతమంది వ్యక్తులు ఈ భూములను కౌలుచిత్తు లేకుండా సాగు చేసుకుంటూ దేవాలయాలకు సంబంధించి లభించాల్సిన ఆదాయాన్ని అడ్డుకుంటున్నారు. ఈ మేరకు ఈ భుముల ను కాపాడాలని కోరుతూ దేవాదాయ శాఖ అదికారికి గ్రామస్థులు విన్నవించారు. ఒకప్పటికి వైభవంగా నడిచిన ఈ దేవాలయాలు, ప్రస్తుతం ధూప, దీప, నైవేద్యాలకూ నోచుకోలేని దుస్థితిలో ఉన్నాయి. ఈ విషయాన్ని గ్రామస్థులు, జనసేన నాయకుడు జమ్మలమడుగు నియోజకవర్గ జనసేన కోఆర్డినేటర్ దేరంగుల జగదీష్‌కి తెలియ జేశారు. దీనిపై స్పందించిన జగదీష్ వెంటనే కడపలోని దేవాదాయ శాఖ అసిస్టెంట్ కమిషనర్‌ని కలిసి వివరించారు. వెంటనే స్పందించిన ఏసీ, ప్రొద్దుటూరులోని ఈవోకి ఫోన్ చేసి, మాలపాడు గ్రామంలో ప్రజల సమక్షంలో భూములపై త్వరితగతిన వేలం నిర్వహించాలని ఆదేశించారు. వేలం ద్వారా వచ్చే ఆదాయాన్ని దేవాలయాల మరమ్మ తులకు వినియోగించడమే కాకుండా, అవసరమైతే అదనంగా రూ.10 లక్షల నిధులను మంజూరు చేసి పునర్నిర్మాణానికి అవసరమైన మద్దతు ఇవ్వడానికి దేవాదాయ శాఖ సిద్ధంగా ఉందని తెలిపారు. అదే సమయంలో, దేవాదాయ భూముల్లోని పిచ్చి మొక్కలు, ముళ్ళ పొదలను తొలగించేందుకు ఉపాధి హామీ పథకం ద్వారా చర్యలు తీసుకోవాలని గ్రామ జనసేన నాయకులు ఈ ఆదినారాయణ ఎర్రగుంట్ల ఎంపీడీవోని కలుసి వినతిపత్రం అందజేశారు. ఎంపీడీవో సానుకూలంగా స్పందించి, పనులు తక్షణమే ప్రారంభించేందుకు చర్యలు తీసుకుంటా మని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమం ద్వారా మాలపాడు గ్రామ దేవాలయాలకు న్యాయం జరగడం, భూముల ద్వారా లభించే ఆదాయాన్ని మళ్లీ దేవాలయ అవసరాలకు వినియోగించేందుకు మార్గం సుగమం కావడం జరిగిందని గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.

## రోగులకు అన్ని రకాల సేవలు అందిస్తాం

### -ఎమ్మెల్యే ఆదినారాయణ రెడ్డి



జమ్మలమడుగు మేజర్ న్యూస్: జమ్మలమడుగు ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు అవసరమైన అన్ని రకాల వైద్య సేవలు అందించేందుకు కృషి చేస్తున్నామని ప్రభుత్వ విప్, జమ్మలమడుగు శాసన సభ్యులు ఆదినారాయణ రెడ్డి పేర్కొన్నారు. ఈరోజు స్థానిక ప్రభుత్వాసు పత్రిలో మెడికల్ సూపర్నెంట్ డాక్టర్ రఫిక్ పాషా ఆధ్వర్యంలో నూతనంగా డయాలసిస్ సెంటర్ ఏర్పాటు చేసేందుకు పరిశీలించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆది మాట్లాడుతూ పేదలకు అవసరమయ్యే అన్ని రకాల వైద్య సేవలు బయట ప్రాంతాలకు, సిటీలకు వెళ్లకుండా వీలైనంత త్వరగా ఇక్కడే మెరుగైన వైద్య సేవలు అందించేందుకు తమ శాయ శక్తుల కృషి చేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎన్డీఏ కూటమి నాయకులు గోనా పురుషోత్తం రెడ్డి, నవనీశ్వర్ రెడ్డి,మార్కెట్ యార్డ్ చైర్మన్ నాగేశ్వర్ రెడ్డి, నాయకులు కార్యకర్తలు అధికారులు పాల్గొన్నారు.

## భారతదేశమంటే సర్వ మతాల సమూహం

### - కులమత బేధాలు లేకుండా ప్రశాంత జీవనం గడపాలి

### -ఆస్తాన యే గౌసియా పీఠాధిపతి సయ్యద్ షా బడే గౌస్ పీరా ఖాద్రి





జమ్మలమడుగు మేజర్ న్యూస్: భారతదేశమంటే కేవలం ఒక్క మతం కాదని ఎన్నో రకాల కులాలు, మతాలు, వివిధ వర్గాల ప్రజలు కలిసి మెలిసి ఒకే కుటుంబం లాగా జీవిస్తున్నారని, ప్రతి ఒక్కరూ ఎలాంటి తారతమ్యాలు లేకుండా అన్నదమ్ముల లాగా ప్రశాంత జీవనం గడపాలని జమ్మలమడుగు పట్టణం లోని ఆస్థాన ఏ గౌసియా పీఠాధిపతి సయ్యద్ షా బడే గౌస్ ఫీరా ఖాద్రి పేర్కొన్నారు. సోమవారం రాత్రి 9గంటలకు స్థానిక పలగాడి సెంటర్ నందు పీఠాధిపతి ఆధ్వర్యంలో కుల మతాలకతీతంగా పలువురు వక్తలు, కవులు, రచయితలు, సంఘ సేవకులతో సర్వమత సమ్మేళనం కార్య క్రమం నిర్వహించారు. ముఖ్య అతిథులుగా ఆస్థాన ఏ గౌసియా పీఠాధిపతి కుమారులు గురువులు సయ్యద్ షా తాహిర్ పీరాన్ ఖాద్రి, ప్రముఖ కవి, రచయిత సంఘ సేవకులు విద్వాన్ డాక్టర్ ఎం, రామముని రెడ్డి ప్రొద్దుటూరు, కవి, గాయకులు రామావదూత డి.తిరుపేలు కర్నూలు, రేడియో గాయకులు, వక్త, సమాజ సేవకులు రిటైర్డ్ హిందీ పండిట్ ఏ. బికారి సాహెబ్ జమ్మలమడుగు, సాహితీ సేవా సంస్థ వ్యవస్థాపకులు, రచయిత, ప్రిన్సిపల్ డాక్టర్ పల్లాకృష్ణ ప్రొద్దుటూరు, స్మార్త పండితులు గడియారం కళ్యాణ్ శర్మ జమ్మల మడుగు, గురువులు సయ్యద్ షా ఖాదర్ వలీ భాష ఖాద్రి పాల్గొన్నారు. పీఠాధిపతి కార్యక్రమంలో పాల్గొన్న ముఖ్య అతిథులను, కవులను, పెద్దలను సత్కరించారు. పీఠాధిపతి మాట్లాడుతూ నేటి సమాజంలో మానవతా విలువలు కనిపించడం లేదని కులాలు మతాల మధ్య కొందరు విద్వేషకులు కుతంత్రాలు చేస్తున్నారని, గొడవలు తెస్తున్నారని తెలిపారు.అలా కాకుండా ప్రతి ఒక్కరు కుల,మత బేధాలు లేకుండా కలిసిమెలిసి సంతోషంగా జీవించాలని సూచించారు. అనంతరం వక్తలు మాట్లాడుతూ నేటి సమాజంలో నిరక్షరాస్యత లేకుండా ప్రతి ఒక్కరు తమ పిల్లలకు మంచి విద్యాబుద్ధులు నేర్పించి సమాజంలో మంచి ఉద్యోగ అవకాశాలు అందిపుచ్చుకొని తమ జీవితాలను సువర్ణ బాటలోనడిచేలా మార్గదర్శకాలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ముస్లిం మత పెద్దలు, ముస్లిం సోదరులు, మహిళలు భక్తులు, అధిక సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.

## నేడు చెన్నూరులో ఉచిత వైద్య శిబిరం

చెన్నూరు మేజర్ న్యూస్: నేడు చెన్నూరులోని స్థానిక జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల ఎదురుగా నిస్సి ఫిజియో థెరపి క్లినిక్‌లో కడప నగరానికి చెందిన మాతృశ్రీ ఐవిఎఫ్ వారి ఆధ్వర్యంలో స్త్రీ వ్యాధులు, సంతాన సాఫల్య ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. బుధవారం ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు మాతృశ్రీ ఐవి ఎఫ్ క్లినిక్ ప్రముఖ సంతాన సాఫల్య వైద్య నిపుణులు డాక్టర్ వై.ప్రమోద ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిభిరం జరుగుతుందన్నారు.ఈ శిబిరంలో మహిళలకు సంబంధించిన అన్ని వ్యాధులకు ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి మందులు ఉచితంగా ఇవ్వడం జరుగుతుందని చెప్పారు. సంతానం లేక బాధపడుతున్న దంపతులకు కూడా డాక్టర్ కన్సల్టేషన్ ఉచితమన్నారు. సంతానలేమితో బాధపడుతున్న దంపతులకు ఉచితంగా కౌన్సిలింగ్ ఇచ్చి వారి సందేహాలను నివృత్తి చేస్తామన్నారు. శిబిరానికి విచ్చేసే స్త్రీలు, గర్భిణీలు, సంతానలేమి దంపతులు తమ వెంట పాత రిపోర్టులను తీసుకురావా లన్నారు. శిబిరానికి వచ్చిన వారికి 30 రోజుల వరకు మాతృ శ్రీ ఐవిఎఫ్ క్లినిక్‌లో ఉచిత ఓపీ సౌకర్యం ఉంటుందని తెలిపారు. అవస రమైన వారికి మందులను ఉచితంగా ఇస్తామని తెలిపారు. చెన్నూరు మండలం పరిసర ప్రాంతాల వారు ఈ సదవకాశాన్ని సద్విని యోగం చేసుకోవాలని కోరారు. వివరాలకు 9505046850, 9849279800 అనే నెంబర్లను సంప్రదిం చాలని వారు కోరారు

## సనాతన ధర్మం రక్షణ కోసం ప్రతి ఒక్క హిందువు పాటుపడాలి

### శ్రీ లక్ష్మీపతి స్వామీజీ టాటూ స్వామి





బద్వేల్ టౌన్ మెజర్ న్యూస్ మంగళవారం స్థానిక బద్వేల్ పట్టణంలో శ్రీ లక్ష్మీపతి స్వామీజీ టాటూ స్వామి పాదయాత్ర చేశారు ఆయన మాట్లాడుతూ ప్రతి హిందువు సనాతన హిందూ ధర్మం అభివృద్ధి కోసం పాటుపడాలని తెలిపారు తాను 2016 సంవత్సరంలో కర్ణాటక రాష్ట్రంలో ఉడిపి పట్టణం నుంచి అయోధ్య కాశి పూరీ పుణ్య క్షేత్రాల దర్శన కొరకు పాదయాత్ర మొదలు పెట్టి రాబోవు మూడు నెలల్లో ఉడిపి పట్టణంలో ముగిస్తున్నట్లు తెలిపారు అందులో భాగంగా పుణ్యక్షేత్రల దర్శనం ముగించుకొని పాదయాత్ర చేసి తిరిగి ఉడిపి పట్టణానికి వెళ్తున్న శ్రీ లక్ష్మీపతి స్వామీజీ టాటూస్ స్వామి బద్వేల్ పట్టణంలో ఈరోజు వచ్చారు కర్ణాటక తమిళ నాడు కేరళ ఆంధ్ర తెలంగాణ మధ్యప్రదేశ్ ఉత్తర ప్రదేశ్ ఒరిస్సాల రాష్ట్రాల గుండా సుమారు 30వేల కిలోమీటర్లు మొత్తం భారతదేశాల అంతట పాదయాత్ర చేసినట్లు తెలిపారు 35 దేవతామూర్తులను తన శరీరం మీద పచ్చ బొట్లు ఉన్నట్లు తెలిపారు మధ్వాచార్యులు కూడా ఉన్నట్లు తెలిపారు వచ్చే మూడు నెలల్లో ఉడిపి చేరుతున్నట్లు తెలిపారు ఈ సందర్భంగా ఆయన గోశాల సందర్శన చేశారు అనంతరం మాట్లాడుతూ హిందూ సనాతన ధర్మం గొప్పతనాన్ని ప్రజల్లో వ్యాపింప చేస్తూ ఈ పాదయాత్రను నిర్వహిస్తున్నారని తెలిపారు బద్వేల్ పట్టంనం నుండి కడప రాయ చోటి మదనపల్లి బెంగళూరు పట్టణాల ద్వారా ఉడిపి పట్టణానికి చేరు తామని తెలిపారు స్వామీజీ ఆశీస్సులు సింగరయ్య చందన్ స్వీకరించారు

## ఇంటింటి చెత్త సేకరణ పనులను పరిశీలించిన ఎంపీడీవో



యర్రగుంట్ల మేజర్ న్యూస్ మండల పరిధిలోని కలమల్ల గ్రామపంచాయతీలో ఇంటింటి చెత్త సేకరణ పనులను ఉపాధి హామీ పనులను ఎంపీడీవో వెంకటరమణయ్య మంగళవారం పరిశీలించారు. ఇంటి పరిసర ప్రాంతాల్లో చెత్త వేయకుండా వేసిన చెత్త కాలువలో పడి మురికి నీరు బయటికి పోవడానికి అడ్డుగా పడుతుందని వారికి వివరించారు. ఇంటి నుంచి సేకరించిన చెత్తను డంప్యార్డులో వేయటాన్ని దగ్గర ఉండి పరిశీలించారు. ఉపాధి హామీ పనులు చేస్తున్న మహిళలను ఎండ తీవ్రత నుంచి జాగ్రత్తలు వహించాలని వారికి తగు సూచనలు చేశారు.

# చెత్త తరలించు వాహనాల మరమ్మతుకు అలసత్వమెందుకు?




బద్వేల్ మేజర్ న్యూస్.. చెత్త తరలించు వాహనాల మరమ్మతులు చేపించడం పట్ల అధికారుల కి ఇంత అలసత్వమా అంటూ అదేవిధంగా మున్సిపల్ ఉద్యోగ -కార్మికుల సమస్యలను పరిష్కరించాలని రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు బద్వేలు మున్సిపల్ వర్కర్స్ ఎంప్లాయిస్ యూనియన్ (సిఐటియు) పట్టణ కమిటీ ఆధ్వర్యంలో పాత మున్సిపల్ కార్యాలయం నుండి అంబేద్కర్ సర్కిల్ వరకు ర్యాలీ నిర్వహించి తమ నిరసనను తెలిపారు. ఈ సందర్భంగా యూనియన్ కోశాధికారి కాలువ శివకుమార్ మాట్లాడుతూ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి పది నెలలు గడుస్తున్నప్పటికీ మున్సిపల్ కార్మికులకు గత సమ్మె కాలంలో ఇచ్చిన వాగ్దానాలకు జీవోలు జారీ చేయకపోగా, ప్రస్తుతం ఉన్న ఆప్కాస్ సంస్థను సైతం రద్దుచేసి ప్రైవేట్ ఏజెన్సీలకు అప్పగించాలనుకోవడం దుర్మార్గమని, అటువంటి చర్యలను విరమించుకొని కార్మికులను పర్మినెంట్ చేయాలని స్థానిక మున్సిపాలిటీలో చెత్త తరలించే వాహనాలను పూర్తి స్థాయిలో మరమ్మత్తులు చేయించి వాహనాలపై పని చేస్తున్న కార్మికుల ప్రాణాలను కాపాడాలని, వాహనాలకు ఇన్సూరెన్సులు పూర్తిస్థాయిలో చేయాలని, గత సమ్మె కాలపు వేతనం మంజూరు చేయాలని, కార్మికులకు రక్షణ పరికరాలు అందించాలని,పట్టణ అవసరాలకు అనుగుణంగా పారిశుద్ధ్య వాహనాలను సమకూర్చాలని, చనిపోయిన కార్మికులకు ఎక్స్గ్రేషియాలు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని, సిబ్బందిని పెంచాలని పలుమార్లు అధికారులకి తెలియజేసినప్పటికీ సమస్యలు పరిష్కరించడంలో విఫలమయ్యారని ఇప్పటికైనా కార్మికుల సమస్యలను పరిష్కరించుటకు నిర్లక్ష్య వైఖరిని విడనాడి సమస్యలు పరిష్కరించాలని లేనియెడల రానున్న కాలంలో ఆందోళనలు తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో సిఐటియు పట్టణ కన్వీనర్ కె. నాగేంద్రబాబు, యూనియన్ అధ్యక్షులు పులి శాంప్రవీణ్, ఉపాధ్యక్షులు గంటా శ్రీనివాసులు, దియ్యాల దేవమ్మ, ప్రధాన కార్యదర్శి దియ్యాల నాగేంద్రబాబు, కార్యదర్శులు బద్వేల్ ప్రవీణ్ కుమార్, నాగరపు సత్యరాజు, కమిటీ సభ్యులు ఇండ్ల చంద్రశేఖర్,పద్మిశెట్టి రామయ్య,పి.పి.వరప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# రెవెన్యూ స్థలాల అక్రమణకు సహకరిస్తున్న వీఆర్వో, వీఆర్ఏలు?!



జమ్మలమడుగు మేజర్ న్యూస్: గూడెంచెరువు పొన్నతోట గ్రామాలకు సంబంధించిన ప్రభుత్య భూములు స్థలాలు గత కొన్ని సంవత్సరాలుగా భూ ఆక్రమణలకు గురువు తున్నాయి వీటినీ రెవెన్యూ సంబంధిత ఉద్యోగులు అయినా వీఆర్వో వీఆర్ఏ లు ఎమ్మార్వో దృష్టికి తెలియజేయక పోగా బెసుమట్టాలు వేసుకొనుటకు వీరికి అనుకూలంగా వున్న వారికి సహాయపడుతున్నారు. గూడెం చెరువు గ్రామంలోకీ వైయస్ రాజ శేఖర్ రెడ్డి ముఖ్య మంత్రి హయాంలో అప్పటి (ఇప్పటి)ఎమ్మెల్యేగా ఉన్న సి.ఆదినారాయణ రెడ్డి సహకారంతో ఇండ్లు లేని పేద ప్రజలకు ఇండ్లు మంజూరు చేసినారు.ఐతే కొంతమంది ఇండ్లు గూడెం చెరువు గ్రామంలో వున్న కూడా 5,6 బెసుమట్టాలను వీఆర్ఏల సహాయంతో అక్రమంగా వేసుకుం టున్నారు. అధికారులు మాత్రం చోద్యం చూస్తున్నారు. అలాగే పొన్నతోట వీఆర్వో వీఆర్ఏలు కూడ ఈలాగే వ్యవహారీస్తున్నారు.జీతాలు తీసుకొంటూ డ్యూటీనీ సక్రమంగా చేయని వారిని వెంటనే సస్పెండ్ చేయాలని జమ్మలమడుగు లోని నాలుకట్టలో ఉండే బరిగేల రాజు కోరుకుంటున్నామని తెలిపారు. గతంలో వీఆర్ఏలు డ్యూటీ చేయడం లేదని ఎమ్మార్వో కు ఫిర్యాదు తెలియ పరచిన వెంటనే శ్రీనివాస్ రెడ్డి స్పందించి వారికి డ్యూటీలు వేసినారు. ఇలానే మా సమస్య కూడా పరిష్కరించాలని ఎమ్మార్వోను కోరుకుంటున్నా మని బరిగేల రాజు తెలిపారు.

# సులభమైన పద్ధతిలో ఆంగ్ల వ్యాకరణం

కడప సిటీ మేజర్ న్యూస్ కడప నగరంలోని కొండాయ పల్లిలో గల జిల్లా కేంద్ర గ్రంథాలయంలో గ్రంథాలయ కార్యదర్శి అమీరుద్దీన్ గారి పర్యవేక్షణలో నిర్వహిస్తున్న సమ్మర్ క్యాంపు నందు సులభమైన పద్ధతిలో ఆంగ్ల వ్యాకరణాన్ని ఎలా నేర్చుకోవాలి అనే పాఠాన్ని ఆంగ్ల ఉపాధ్యాయురాలు యుటిఎఫ్ రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ డి రూత్ ఆరోగ్య మేరి బోధించారు. సులభమైన పద్ధతిలో ఆంగ్ల వ్యాకరణం విద్యార్థుల కోసం ఈ వేసవి శిబిరంలో నేర్పించడం జరుగుతోంది .విద్యార్థులకు ఆంగ్ల వ్యాకరణం ప్రాముఖ్యత గురించి కొన్ని ముఖ్యమైన విషయాలను తెలియజేయడమైనది. స్పష్టమైన కమ్యూనికేషన్ కొరకు మంచి వ్యాకరణం విద్యార్థులకు వారి ఆలోచనలు మరియు అభిప్రాయాలను మాట్లాడడంలో రాయడంలో స్పష్టంగా కచ్చితంగా వ్యక్తిగరించడానికి సహాయపడుతుంది. సరైన వ్యాకరణం లేకుండా వాక్యాలు గందరగోళంగా మారవచ్చు లేదా ఊహించని అర్థాలను కలిగి ఉండవచ్చు. మాట్లాడే ఆంగ్లం కొన్నిసార్లు మరింత సరళంగా ఉండగలిగినప్పటికీ వ్యాకరణం పై మంచి అవగాహన విద్యార్థులకు మరింత నమ్మకంగా మరియు సరిగ్గా మాట్లాడటానికి సహాయపడుతుంది .ఆంగ్లభాష పరీక్షలలో వ్యాకరణం తరచుగా నేరుగా అంచనా వేయబడుతుంది. భవిష్యత్తులో ఈమెయిలు నివేదికలు లేదా ప్రజెంటేషన్లలో వృత్తిపరమైన కమ్యూనికేషన్ కోసం




బలమైన ఆంగ్ల వ్యాకరణం చాలా కీలకము. ఆంగ్ల వ్యాకరణం విద్యార్థులు నేర్చుకోవడం చాలా ముఖ్యమైన అంశమని అందువలన ఈ సమ్మర్ క్యాంపులో విద్యార్థులకు ఆంగ్ల వ్యాకరణం నేర్పించడం జరుగుతున్నదని ఆమె అన్నారు. విద్యార్థులు చక్కగా పాల్గొని సరైన సమయంలో వారి ప్రతిస్పందన తెలియజేశారని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు. కార్యక్రమానికి హాజరైన డిప్యూటీ లైబ్రేరియన్ ఇ. పవన కుమార్, సుబ్రహ్మణ్యం, జేమ్స్, గౌస్, సుబ్బమ్మ, రమణ తదితరులు పాల్గొన్నారు.

# బ్రిడ్జి పై అటాచ్డ్ రబ్బర్లు వేయాలి : డివైఎఫ్ఐ

జమ్మలమడుగు మేజర్ న్యూస్ :జమ్మలమడుగు నుండి ముద్దనూరు మార్గం లో బ్రిడ్జిపై అటాచ్డ్ రబ్బర్లు వేసి అధికారులు మరమ్మతులకు చర్యలు చేపట్టాలని డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి వీరనాల శివ కుమార్ తెలిపారు. మంగళవారం బ్రిడ్జి పైన దెబ్బతిన్న రోడ్డును పరిశీలించారు. శివకుమార్ మాట్లాడుతూ నిత్యం వందల కొద్ది వాహనాలు ప్రయాణాలు జరిగే రోడ్డు అక్కడక్కడ గుంతలు ఏర్పడ్డాయని ప్రయాణకుల తీవ్ర అసౌకర్యంగా ఉందని అన్నారు. రాత్రి సమయంలో ప్రజలకు వాహనదారులకు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నా రన్నారు. గుంతలలో వాహనాలు పడి ప్రమాదాలకు గురవుతున్నారన్నారు. ప్రభుత్వ అధికారులు గమనించి బ్రిడ్జి పైన అటాచ్డ్ రబ్బర్లు వేసి రోడ్డు మరమ్మతులకు చర్యలు చేపట్టాలని కోరారు.



# రోడ్డు ప్రమాదంలో మహిళ మృతి




పోరుమామిళ్ల మేజర్ న్యూస్. వైఎస్ఆర్ కడప జిల్లా పోరుమామిళ్లలో మంగళవారం రోడ్డు ప్రమాదం చోటు చేసుకుంది. పోరుమామిళ్ల మండలంలోని తిమ్మారెడ్డి పల్లె గ్రామానికి చెందిన లక్ష్మమ్మ 50 సం"లు అనే మహిళ రోడ్డు ప్రమాదంలో మృతి చెందడం జరిగింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం లక్ష్మమ్మ ఆమె కుటుంబ సభ్యులతో కలిసి అవసర నిమిత్తమై ద్విచక్ర వాహనంలో బద్వేల్ నుండి పోరుమామిళ్ళకు వస్తుండగా ప్రభుత్వ డిగ్రీ కళాశాల సమీపంలో టిప్పర్‌ను ఢీకొని ఆమె అక్కడికక్కడే మృతి చెందినట్లు తెలిపారు. ద్విచక్ర వాహనంలో ముగ్గురు వస్తుండగా ఇద్దరు సురక్షితంగా బయటపడగా, ఒకరు మృతి చెందారు. విషయం తెలుసుకున్న పోరుమామిళ్ల ఎస్సై కొండారెడ్డి సంఘటన స్థలానికి చేరుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

# పోట్లదుర్తి అంగన్వాడీ కేంద్రంలో 'కిషోరి వికాసం' వేసవి శిక్షణపై అవగాహన

ఎర్రగుంట్ల రూరల్ మేజర్ న్యూస్: ఎర్రగుంట్ల మండల పరిధిలోని పొట్లదుర్తి గ్రామంలో అంగన్వాడి కేంద్రం నందు కిషోర్ వికాసం వేసవి శిక్షణ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎర్రగుంట్ల పిహెచ్సి వైద్యాధికారి జ్యోత్స్న కిషోర్ వికాసం పై విద్యార్థులకు అవగాహన కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. ఋతుక్రమ పరిశుభ్రత నిర్వహణ బాలికల గౌరవానికి మరియు శ్రేయస్సుకు ముఖ్యమైనదని, బాలికలందరు ఋతుక్రమ సమయంలో ఇంట్లోనే ఉండకుండా బడికి హాజరుకావాలంటే వారికి ఋతుక్రమం గురించి తప్పకుండా తెలియాలని, పరిశుభ్రమైన నాప్కిన్‌లు వాడుకోవాలని, చేతులను సబ్బుతో శుభ్రం చేసుకోవాలని, మంచి పోషకాహారం తీసుకోవాలని తెలిపారు. అనంతరం సిడిపిఓ ముంతాజ్ బేగం, హెల్త్ ఎడ్యుకేటర్ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ బాల్యవివాహాలు వాటివలన జరిగే దుష్పరిమానాల గురించి మాట్లాడుతూ 18 సంవత్సరంలు నిండని వ్యక్తులందరు బాలలే అని, బాల్య వివాహం వధూవరులలో ఏ ఒక్కరైనా నిర్దేశించిన వయస్సు కంటే తక్కువ వయస్సు అంటే అమ్మాయికి 18 సంవత్సరాలు, అబ్బాయికి 21 సంవత్సరాలు పూర్తి కాకుండా వివాహం చేస్తే దానిని బాల్య వివాహం అంటారని, ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్ లో బాలికల సగటు వివాహ వయస్సు 15 సంవత్సరాలుగా ఉందని, బాల్య వివాహాలు చట్ట రీత్యా నేరమని, బాల్య



వివాహల వల్ల కలిగే దుష్పలితాల్లో అత్యంత ప్రమాదకరమైనడి చిన్న వయస్సులో గర్భం దాల్చడం అని, బాల్య వివాహలని నిర్మూలించాలంటే తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలని, పిల్లల తల్లిదండ్రులకు నమ్మకాన్ని కల్పించాలని, ఎక్కడైనా బాల్య వివాహాలు జరుగుతుంటే మీ గ్రామంలోని పంచాయతీ సెక్రటరీ, అంగన్వాడీ లేదా ఏ యన్ యం గారికి తెలిచేయాలనీ, చైల్డ్ హెల్ప్ లైన్ నెంబర్ 1098 కూడా కాల్ చేసి చెప్పవచ్చునని తెలిపారు. ఈ కార్యక్రమంలో హెచ్ఇఓ రవి శంకర్ రాజు, సూపర్ వైజర్ ఉమా రాణి ఏయన్యం, ఆశ మరియు అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# సుందరయ్య ఆశయ సాధనకు ఉద్యమించాలి

## సిపిఎం జిల్లా కార్యదర్శి జి.చంద్రశేఖర్




బద్వేల్ మేజర్ న్యూస్.. సుందరయ్య ఆశయ సాధనకు కామ్రేడ్లు నడుముబిగించిఉద్యమించాలిఅనిసిపిఎం జిల్లా కార్యదర్శి జి.చంద్రశేఖర్ పిలుపునిచ్చారు. మంగళవారం ఉదయం బద్వేలు పట్టణ స్థానిక సిపిఎం కార్యాలయంలో కామ్రేడ్ ఏం.చిన్ని అధ్యక్షతన సిపిఎం బద్వేల్ పట్టణ కమిటీ విస్తృత సమావేశం జరిగింది. ఈ సమావేశాన్ని ఉద్దేశించి భారత కమ్యూనిస్టు పార్టీ (మార్బిస్ట్), సిపిఎం జిల్లా కార్యదర్శి జి.చంద్రశేఖర్ మాట్లాడుతూ... అమెరికా అధ్యక్షులుగా ట్రంప్ ఎన్నికయ్యాక ఐక్యరాజ్యసమితికి తమ వాటా నిధులు ఇవ్వకుండా నిరాకరిస్తూ, నిర్వీర్యం చేస్తున్నారని, అంతర్జాతీయ శాంతి పరిరక్షణ విఫలం చేయడానికి కుట్ర పూరితంగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. కొలంబియా, మెక్సికో, బ్రెజిల్, శ్రీలంక, ఉరుగ్వే దేశాలలో అభ్యుదయ శక్తులు ఎన్నికల్లో గెలిచి, అధికారం చేపట్టారని ప్రజారంజకంగా పరిపాలిస్తున్నారని వారు గుర్తు చేశారు. పార్లమెంటులో మొదటి ప్రతిపక్ష నాయకుడుగా పనిచేసిన కమ్యూనిస్టు నాయకుడని, సిపిఎం తొలి ప్రధాన కార్యదర్శిగా మే 19వ తేదీన పుచ్చలపల్లి సుందరయ్య వర్ధంతి సభలను దేశవ్యాప్తంగా సిపిఎం ఘనంగా నిర్వహిస్తోందని, జిల్లాలో ప్రతి మండలంలో సుందరయ్య వర్ధంతి నిర్వహిస్తున్నట్టు తెలిపారు. నేడు దేశంలో మోడీ కేంద్ర ప్రభుత్వం ప్రజాస్వామ్య విచారణ వ్యవస్థలైన ఈడి, ఐటి, సిబిఐ సంస్థలను తమ రేసు కుక్కలుగా ప్రతిపక్ష పార్టీలపైన, తిరగబడ్డ మిత్రపక్షాలపైన ఉసిగొల్పి వారిని ఆర్థికంగా ఇబ్బందులకు గురిచేసి, మానసికంగా లొంగ తీసుకుంటున్నారని ఇది అప్రజా స్వామీకమైన చర్యలు అన్నారు. ఎవరైనా ప్రశ్నిస్తే వారిపై అర్బన్ నక్సలైట్స్ అని ముద్ర వేసి తప్పుడు , నిరాధారమైన కేసులు పెట్టి హింసిస్తున్నారని అన్నారు. బిజెపి రాజకీయా లు దేశ సమైక్యత సమగ్రతలకు, ప్రజల ఐక్యతకు ముప్పు తెచ్చి పెట్టే విధంగా ఉన్నాయని, బిజెపిని ప్రజలు నుండి వేరు చేయాల్సిన అవసరం ఉందన్నారు. దేశంలోని ప్రజాస్వామ్య, లౌకిక, కమ్యూనిస్టు కార్యకర్తలపై బాధ్యత ఉందన్నారు. రాష్ట్రంలో టిడిపి, జనసేన, వైకాపా లు బిజెపి చేతిలో కీలుబొమ్మలుగా మారాయని, కేంద్రంలోని మోడీ నాయకత్వంలో అధికారంలో ఉన్న బిజెపి, ఎన్డీఏ కూటమి కార్మిక, కర్షక వ్యతిరేక చట్టాలు చేస్తున్నాయని, రాజ్యాంగ విరుద్ధమైన వక్ఫ్ సవరణ చట్టం తెచ్చినా ప్రశ్నించడం మానేశారన్నారు. నవ్యాంధ్రప్రదేశ్ రాజధాని కి నిధులు ఇవ్వకపోయినా, పోలవరం జాతీయ ప్రాజెక్టుగా నిర్మించకపోయినా, కడప ఉక్కు పరిశ్రమ నిర్మాణం చేయకపోయినా, రాష్ట్ర విభజన చట్టంలోని ప్రత్యేక హోదా లేదన్నా పల్లంతా మాట కూడా ప్రశ్నించలేని పరిస్థితుల్లో టిడిపి, జనసేన, వైసీపీ లు ఉన్నా యన్నారు. కార్యక్రమంలో సిపిఎం బద్వేలు పట్టణ కార్యదర్శి కే.శ్రీనివా సులు, సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు పఠాన్ చాంద్ బాషా, సిపిఎం బద్వేల్ పట్టణ కమిటీ సభ్యులు మోక్షమ్మ, కైరున్ బి, బాబు, శివ, అనంతమ్మ , శాఖా కార్యదర్శులు బాలమ్మ, ప్రసాద్, పి.సీ. కొండయ్య, మస్తాన్ బి, సిపిఎం సభ్యులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# కిషోర్ వికాస అవగాహన సమావేశం



యర్రగుంట్ల మేజర్ న్యూస్.. మండల పరిధిలోని సున్నపురాళ్ల పల్లి గ్రామపంచాయతీ ఆఫీస్ నందు బాలబాలికలకు కిశోర వికాసం అవగాహన సమావేశం నిర్వహించారు. సమావేశంలో హెల్త్ ఎడ్యుకేటర్ నాగముని రెడ్డి రూతుక్రమం పరిశుభ్రత, ఆరోగ్య సమస్యలు లింగ సమానత్వం, ఒకరికి ఒకరు పరిచయ కార్యక్రమం, కౌమార దశలో రక్తహీనత నివారణ, బాల్య వివాహాల నిరోధక చట్టం, జీవన నైపుణ్యాలు, ప్రస్తుతం వ్యక్తుల మధ్య సంబంధం ఎలా ఉండాలి, వాటిపై అవగాహన కల్పించారు. కౌమర దశలో రక్తహీనత వలన బలహీనపడతారని తగు జాగ్రత్తలు తీసుకోకుండా పోతే గుండెకు సంబందించిన వ్యాధిన పడతారని అని తెలియజేశారు. చిలమకూరు ఆరోగ్య కేంద్రం నందు ప్రతి శుక్రవారం కౌమర ఆడపిల్లలకు, శనివారం కౌమార బాలురకు క్లినిక్ మధ్యాహ్నం 2 గంటల నుండి 4 గంటల వరకు డాక్టర్ ఆధ్వర్యంలో ఆరోగ్య సూచనలు ఇస్తూ వైద్య పరీక్షలు నిర్వహిస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ వరలక్ష్మి ఆరోగ్య కార్యకర్త సుమతి ఆశా కార్యకర్తలు జ్యోతి,అంగన్వాడీ కార్యకర్త పార్వతి, కిషోర్ గ్రామ బాలబాలికలు పాల్గొన్నారు.

# గ్రంధాలయాలు జ్ఞాన బండారాలు



ఎర్రగుంట్లరూరల్ మేజర్ న్యూస్: ప్రభుత్వ గ్రంథాలయాలు విద్యార్థులకు జ్ఞాన బండారాలని ప్రోత్సవ గ్రంథాలయ రికార్డ్ అసిస్టెంట్ ఉమాదేవి అన్నారు. మంగళవారం ఎర్రగుంట్ల ప్రభుత్వ గ్రంథాల యంలో వేసవి శిక్షణ శిబిరాలను నిర్వహించారు ఈ సందర్భంగా విద్యార్థులతో స్టోరీ రీడింగ్, స్పోకెన్ ఇంగ్లిష్, మ్యూజికల్ చైర్స్ కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠకులు పాల్గొన్నారు.

# ప్రకృతి వ్యవసాయంలో నవధాన్యాలను సిద్ధం చేస్తున్న రైతులు



లింగాల మేజర్ న్యూస్ :- లింగాల మండలంలోని అంబక పల్లి గ్రామంలో పకృతి వ్యవసాయ సిబ్బంది మాస్టర్ ట్రైనర్ భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ ప్రకృతి వ్యవసాయ విధానంలో బదుల్లబి అనే రైతు యొక్క ఎకరా పొలంలో పిఎండిఎస్ విధానంలో (నవధాన్యాలు) 30 రకాల విత్తనాలను 30 కేజీల చొప్పున పొలములో విత్తడం జరిగిందన్నారు. ఇవి విత్తడం ద్వారా అన్ని రకాల మొక్కల వేర్ల నుండి భూమిలో ఉన్న సూక్ష్మజీవులకు ఆహారాన్ని అందిస్తాయి. సూక్ష్మజీవులు ప్రధాన పంటకు కావలసిన పోషకాలను అందించి మంచి దిగుబడులను సాధించచ్చని ఆయన అన్నారు. ఈ విధానం ద్వారా ఎరువులు ఖర్చు తగ్గుతుందని భూమి మెత్తగా తయారై మంచి ఫలితాలను ఇస్తాదని ఖాళీగా ఉన్న భూములు ఈ పద్ధతిని పాటించాలని అన్నారు. 365 రోజులు భూమిని ఎండ నుండి కాపాడు కోవడం వలన భూమిలో పోషకాలు అన్నీ కూడా అభివృద్ధిచెంది పంటల దిగుబడిని పెంచుతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో మాస్టర్ ట్రైనర్ యూనిట్ ఇంచార్జ్ జయనాయక్, యన్యఫ్ఇన్. జోషఫ్, ఇంటర్నల్ కమ్యూనిటీ రిసోర్స్ పర్సన్స్ బదుల్లబి రైతుల పాల్గొన్నారు.

## జీవో 21పై హర్షం వ్యక్తం చేసిన మహిళా ఉద్యోగులు





కడప సిటీ మేజర్ న్యూస్ మహిళా ఉద్యోగులకు డెలివరీ సమయంలో 180 రోజుల జీతంతో కూడిన లీవ్ ఇస్తూ జీవో నెంబర్21ని రిలీజ్ చేసినందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకి ఎన్జీవో ఉద్యోగులు హర్షం వ్యక్తం చేశారు. మంగళ వారం ఎన్జీవో జిల్లా కార్యాలయంలో జిల్లా అధ్యక్షులు బి శ్రీనివాసులు విలేకరుల సమా వేశంలో మాట్లాడుతూ నిన్నటి రోజు రాష్ట్ర ప్రభుత్వం మహిళా ఉద్యోగులకు మరో శుభవార్త చెప్పారని తెలిపారు. డెలివరీ సమయంలో ఆరు నెలల పాటు వేతనంతో కూడిన జీవో తీసుకు రావడం మహిళలకు గొప్ప వరం లాంటిదని ఆయన తెలిపారు ఈ జీవో రావ డంతో ఆర్థిక ఇబ్బందులతో ఇబ్బందులు పడుతున్న మహిళా ఉద్యోగులకు కుటుంబ జీవన విధానాన్ని ఆర్థిక ఇబ్బందుల నుంచి కోలుకోవచ్చని ఆయన అన్నారు. జీవో రావడానికి కృషి చేసిన ఏపీ యన్జివో రాష్ట్ర అధ్యక్షులు కె. వి శివారెడ్డికి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఏ విద్యా సాగర్కి ప్రత్యేక ధన్యవాదాలు తెలియ జేసినారు. విలేకరుల సమావేశంలో జిల్లా కార్యదర్శి డి రవికుమార్, మహిళా విభాగ కన్వీనర్ భారతి, సిటీ అధ్యక్షులు చిన్నయ్య, కార్యదర్శి సైలెశ్వే రెడ్డి, బి. కృష్ణకుమారి, సిటీ యూనిట్ ఉపాదక్ష్యులు సి. వై. చందన, టి. గాయత్రి, జి. శోభారాణి, యం. శాంతి, ఎస్. జానకి, ఏం.అరుణమ్మ, బి. బేబీ, జి. మెర్రీ, జమున, సిటీ సెక్రటరీ, నాగభూషణం, సి.పి. ఎస్ – సిటీ సెక్రటరీ పాల్గొన్నారు

# శ్రావణమాసం లోపు గండి మూలవిరాట్ దర్శనం కలిపించాలి

## ఆలయ పునః ప్రారంభ పనులు వేగవంతం చేయాలి

## బిజెపి నేత శశి భూషణ్ రెడ్డి



చక్రాయపేట మేజర్ న్యూస్: గండి క్షేత్రం యొక్క ఆలయ పనులు నాలుగు సంవత్సరాలు దాటిన పూర్తి కావడం లేదని జిల్లా బిజెపి మాజీ అధ్యక్షుడు మార్క్ పెడ్ డైరక్టర్ శశి భూషణ్ రెడ్డి అన్నారు.మంగళవారం ఆయన గండి క్షేత్రం లో జరుగుతున్న ఆలయ పుణః నిర్మాణా పనులను బీజేపీ నాయకుల తో కలిసి సందర్శించారు.వచ్చే శ్రావణమాసం లోపు ఆలయాన్ని ప్రారంభించి భక్తులకు ఆంజనేయస్వామి మూల విరాట్ దర్శనం కల్పించాలని కోరారు.ఆలయ నిర్మాణానికి నిధులు ఉన్నా ఎందుకు కాలయాపన చేస్తున్నారని ఈఓ వెంకటసుబ్బయ్యను ప్రశ్నించారు. పనులు వేగవంతంగా జరిగేందుకు అధికారులు కాంట్రాక్టర్తో చర్చలు జరిపి పనులు వేగంగా జరిగేలా చూడాలని కోరారు.బాలలయం లో భక్తులకు దర్శనం కల్పిస్తున్నప్పటికి కొంతమంది భక్తులకు వెలితి గా ఉండటం ఇతర రాష్ట్రాల నుండి వచ్చే ఆంజనేయస్వామి భక్తులు మూల విరాట్ ను దర్శించుకుంటే తమ కష్టాలు తీరుతాయి అనే దృఢ నమ్మకం తో భక్తులు వస్తుంటారని అలాంటివారికి స్వామి వారి మూల విరాట్ దర్శనం కలిపించే బాధ్యత అధికారులు తీసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమం లో బిజెపి జిల్లా కార్యదర్శి గాలి హరి ప్రసాద్ , బీజేపీ నాయకులు,రామచంద్ర రెడ్డి,సుష్మా,దొంతూ సుమన్, సునీల్, పవన్, శ్రీరాములు,ముద్ది శివకుమార్, దశరథ, రాజారెడ్డి, గంగిరెడ్డి, చరణ్ ప్రసాద్ రెడ్డి,సుబ్బారెడ్డి,కొలా ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు

# టిడ్కో గృహాల పనులు వేగవంతంగా పూర్తి చేయాలి

## -త్వరలోనే లబ్ధిదారులకు ఇల్లు అప్పగిస్తాం : ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే ఆదినారాయణ రెడ్డి

జమ్మలమడుగు మేజర్ న్యూస్: జమ్మలమడుగు మండల పరిధిలోని గూడెం చెరువు పంచాయతీలో ఉన్న టీడ్కో గృహాల సముదాయంలో లబ్ధిదారులకు అవసరమైన అన్ని రకాల సౌకర్యాలతో వీలైనంత త్వరగా టిక్కో గృహాలు అప్పజెప్పేందుకు కృషి చేస్తున్నామని ప్రభుత్వ విప్, జమ్మలమడుగు శాసన సభ్యులు ఆదినారాయణ రెడ్డి పేర్కొన్నారు. ఈరోజు కిట్కో గృహాల సముదాయాలను ఎమ్మెల్యే ఆదినారాయణ రెడ్డి ఎన్డీఏ కూటమి నాయకులు కార్యకర్తలతో కలిసి అక్కడ జరుగుతున్న అభివృద్ధి పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆది మాట్లాడుతూ త్వరగా పెండింగ్ లో ఉన్న అభివృద్ధి పనులు పూర్తి చేయాలని లబ్ధిదారులకు త్వరలోనేవారికి మంజూరైన అపార్ట్మెంట్లు అంద జేసేందుకు కృషి చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో ఎన్డీఏ కూటమి నాయకులు నవనీశ్వర్ రెడ్డి, స్థానిక నాయకులు అధికారులు ప్రజలు పాల్గొన్నారు.



# ప్రజా దర్బార్‌కు వెల్లువెత్తిన వినతులు



కడప రూరల్ మేజర్ న్యూస్: ప్రభుత్వ విప్, కడప ఎమ్మెల్యే రెడ్డప్ప గారి మాధవి, మంగళవారం ఆమె నివాసంలో టిడిపి జిల్లా అధ్యక్షుడు శ్రీనివాసరెడ్డితో కలిసి నిర్వహించిన ప్రజా దర్బార్‌కు వినతులు వెల్లువెత్తాయి. సమస్యల పరిష్కారం కోసం కడప నియోజకవర్గ ప్రజలు నుంచి ఎమ్మెల్యే వినతులు స్వీకరించి, పరిశీలించి అత్యవసరంగా స్పందించాల్సిన అంశాలపై వెంటనే చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆమె ఆదేశించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సమస్యల పరిష్కారం కోసమే ప్రజాదర్బార్ నిర్వహించడం జరుగుతుందని, సమస్యల బాధితులు ప్రజాదర్బాల్లో సమస్యలు పరిష్కరించుకోవాలని ఆమె చెప్పారు.

# జగన్ నిర్వాకంతో అంధకారంలో వైస్సార్ ఆర్కిటెక్చర్ యూనివర్సిటీ విద్యార్థుల భవిష్యత్తు : ఎమ్మెల్సీ భూమిరెడ్డి



పులివెందుల మేజర్ న్యూస్ మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి నిర్వాకంతో కడప వైయస్సార్ హార్టికల్చర్ యూనివర్సిటీ విద్యార్థుల భవిష్యత్తు అంధకారంలో పడిందని ఎమ్మెల్సీ భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి అన్నారు. మంగళవారం ఆయన మాట్లాడుతూఎలాంటి అనుమతులు లేకుండా 2020లో యూనివర్సిటీని వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రారంభించడం జరిగిందన్నారు.భారతి తమ్ముణ్ణి రిజిస్ట్రార్‌గా నియమించి, తమ కార్యకర్తలకు ఉద్యోగాలివ్వుటకు యూనివెర్సిటిని హడావుడిగా మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రారంభించడం జరిగిందన్నారు. జూన్‌కు మొదటి బ్యాచ్ విద్యార్థుల కోర్స్ ముగుస్తున్నా యూనివర్సిటీకి అనుమతి ఆర్కిటెక్చర్ కౌన్సిల్ అఫ్ ఇండియా అనుమతిఇవ్వలేదన్నారు. అధికారంలో వున్న నాలుగేళ్లు అనుమతు లకు దరఖాస్తు చేయని చెప్పడం జరిగిందన్నారు.యూనివర్సిటీ ని ఎవరు ప్రారంభించినా విద్యార్థుల భవిష్యత్ దృష్ట్యా సమస్యను పరిష్కరించాలని మంత్రి నారా లోకేష్ ను శాసనమండలి సభ్యుడు భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి కోరడం జరిగిందన్నారు. విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ఆ కాలేజీని స్టేప్పులైజ్ చేయాలంటే కాని పరిస్థితిలో ఉందన్నారు. ఈరోజు 64 మంది విద్యార్థుల భవిష్యత్తు అంధకారంలో పోవడానికి కారణం మాజీ ముఖ్యమంత్రి అన్నారు. ఈరోజు ఆ విద్యార్థులు మా భవిష్యత్తు ఏందని ఆందోళన చెందుతున్నారన్నారు. ఈ విషయాన్ని విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ దృష్టికి తీసుకుపోవడం జరిగిందన్నారు. ఆయన కూడా సానుకూలంగా స్పందించడం జరిగిందన్నారు. విద్యార్థులు ఎలాంటి ఆందోళన చెందవద్దని మంత్రి నారా లోకేష్ నిబద్ధతతో మంచి చేసే కార్యక్రమం చేస్తారన్నారు.

# ఉపాధి పనులను పరిశీలించిన ఎంపీడీవో వెంకటరమణయ్య



ఎర్రగుంట్ల రూరర్ మేజర్ న్యూస్: ఎర్రగుంట్ల మండల పరిధిలోని కలమల్ల గ్రామంలో జరుగుతున్న ఉపాధి హామీ పనులను ఎంపీడీవో వెంకట రమణయ్య మంగళవారం పరిశీలించారు ఈ సందర్భంగా ఉపాధి హామీ పథకం ద్వారా కూలీలకు అందుతున్న వసతుల ను పని దినాలను పరిశీలించారు సకాలంలో కొన్ని దినాలకు కూలి వేతనము అందలేదని వారు ఆయన దృష్టికి తెచ్చారు దీనిపై అధికారులతో మాట్లాడి కూలి వేతనాలు అందేలా చూస్తామని ఆయన తెలిపారు అనంతరం గ్రామం లో పారిశుధ్య పనులను పరిశీలిం చారు ఇంటింటి చెత్త సేకరణపై చర్యలు తీసుకోవాలని పంచాయతీ గ్రామ సిబ్బందికి ఆయన ఆదేశాలు జారీ చేశారు

# ఎస్ఐ మద్దిలేటిని మర్యాదపూర్వకంగా కలిసిన మిద్దె మురళి

తొండూరు సూర్య మేజర్ న్యూస్ : తొండూరు ఎస్ఐ మద్దిలేటిని కలిసిన తొండూరు మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు మిద్దె మురళి. మిద్దె వేణుగోపాల్ మర్యాదపూర్వకంగా కలిసి శాలువా తో సత్కరించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తొండూరు మండలంలో ని శాంతి భద్రతల పరిరక్షణకు కృషి చేయాలని అనంతరం ఎస్సై మద్దిలేటి మాట్లాడుతూ గ్రామాలలో చిన్న చిన్న సమస్యలు వచ్చినప్పుడు వాటిని పెద్దగా చేసుకోకుండా తమ దృష్టికి తీసుకుని వస్తే వాటికి తగ్గ పరిష్కారాలు చూసి పరిష్కరిస్తామని ఎస్సై తెలిపారు



# నిస్సి 20 వార్షికోత్సవ పోస్టల్ విడుదల

## పాస్టర్ అసోసియేషన్ అధ్యక్షుడు ప్రభుదాస్



కమలాపురం మేజర్ న్యూస్ నగర పంచాయతీలో నిస్సీ ఆశీర్వాద పండుగ సభలను విజయవంతం చేయాలని పాస్టర్ అసోసియేషన్ అధ్యక్షుడు ప్రభుదాసు తెలిపారు సోమవారం నిస్సి చర్చి 20వ వార్షికోత్సవ సభల పోస్టర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో విడుదల చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నగర పంచాయతీ పరిధిలో ఉన్న నిస్సి చర్చి 20వ వార్షికోత్సవం సందర్భంగా స్వస్థత ప్రార్థన సభలు నిర్వహిస్తున్నామని ఈ ప్రార్థన సభలో ప్రతి ఒక్కరు పాల్గొని విజయవంతం చేయాలని ఆయన తెలిపారు. ఈనెల 12,13,14, 15, 16న నిస్సి ఆశీర్వాద పండుగల సభలు జరుగునున్నాయన్నారు. కార్యక్రమంలో కమలాపురం పాస్టర్స్ పాల్ కుమార్, రాజేష్, విజయ్, సామ్యూల్, విజయశేఖర్, సురేంద్ర పాల్, థామస్, డేవిడ్ రాజ్, రాజ్ కుమార్, సిస్టర్.హెప్సిభా, తదితరులు పాల్గొన్నారు

# ఇంటి ఇంటికి రేషన్ పంపిణీ జరిగేలాఅధికారులు చర్యలు తీసుకోవాలి

## ప్రజల పక్షాన వైఎస్సార్సీపీ పోరాటం చేస్తుంది : వైఎస్సార్సీపీ నాయకులు

పులివెందుల మేజర్ న్యూస్ ఇంటి ఇంటికి రేషన్ పంపిణీ జరిగేలాఅధికారులు చర్యలు తీసుకోవాలని,అనధికారికంగా రేషన్ డీలర్‌ల వద్ద పంపిణీ చేస్తున్న విషయం ఉన్నతాధికారులకు తెలియ చేసిన స్పందించక పోవడం దారుణం అని, ప్రజల పక్షాన వైఎస్సార్సీపీ పోరాటం చేస్తుందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ పులివెందుల వైఎస్సార్సీపీ నాయకులు పట్టణ ఉపాధ్యక్షుడు పార్నపల్లి కిషోర్, ఆర్టీఐ వింగ్ అధ్యక్షులు మారుతి రెడ్డి, బీసీ సెల్ అధ్యక్షులు కార్తీక్ , విద్యార్థి విభాగం అధ్యక్షులు పోరెడ్డి జశ్వంత్ రెడ్డి లు మాట్లాడుతూ పులివెందుల లో ప్రభుత్వం అందించే బియ్యం గింజలు పొందాలంటే కూలీ పనులు చేసుకొనే జీవులకు ఒక్క రోజు కూలీ పోవాల్సిందే అనే చందంగా అధికారులు కార్డు దారులకు బియ్యం పంపిణీ చేయడం జరుగుతోంది అని, గతం లో వైఎస్ జగన్ మోహన్ రెడ్డి రేషన్ కార్డు ఉన్న ప్రతి ఒక్కరికి తమ ఇంటి వద్దకే వెళ్లి ఎండియూ వాహనాల ద్వారా రేషన్ పంపిణీ చేసేవారని, కానీ ప్రస్తుతం పులివెందుల లో పరిస్థితి దారుణంగా తయారయ్యిందని, రేషన్ డీలర్‌లు తమకు వచ్చిన స్టాక్ ను ఎండీయూ వాహనదారులకు ఇవ్వకుండా అరకొరగా, సమయ పాలన లేకుండా తూతూ మంత్రంగా తమ అనధికార స్టాక్ పాయింట్‌లను రేషన్ షాప్‌లగా మార్చుకుని బియ్యం పంపిణీ చేస్తున్నారనీ, కూలీ పనులు చేసుకునే వారు రేషన్ పొందాలంటే కచ్చితంగా ఒక్కరోజు సెలవు తీసుకుని రేషన్ షాప్ ల దగ్గర నిరీక్షించాల్సిందే అని, అసలు రేషన్ షాప్ డీలర్ లకు రేషన్ పంపిణీ చేయడానికి ప్రభుత్వం అధికారికంగా ఎటువంటి ఉత్తర్వులు జారీ చేయలేదని కానీ ఎండీయూ ఆపరేటర్ లను జీతం రాకుండా చేస్తాం అంటూ బెదిరించి ఎండీయూ ఆపరేటర్ లు తమ బయోమెట్రిక్ ద్వారా రేషన్ డీలర్ వద్దే ప్రజల వేలిముద్రలు తీసుకొని రేషన్ బియ్యం పంపిణీ చేస్తున్నారని, రాష్ట్రం లో ఎక్కడ లేని విధంగా ఇక్కడ ఇంత తతంగం జరుగుతున్నా అధికారులు నిమ్మకు నీరెత్తినట్లుగా వ్యవహరిస్తున్నారని కనీసం ఇప్పటికైనా ఉన్నత అధికారులు స్పందించి రేషన్ బియ్యం ఇంటి ఇంటికి పంపిణీ జరిగేలా చర్యలు చేపట్టాలని వైఎస్సార్సీపి తరుపున డిమాండ్ చేశారు.



# క్రీడలపై ఆసక్తి, ఫిట్నెస్ పై అవగాహన కోసమే ప్రపంచ అథ్లెటిక్స్ దినోత్సవం

## నేడు ప్రపంచ అథ్లెటిక్స్ దినోత్సవం

**ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్:** ప్రపంచ అథ్లెటిక్స్ దినోత్సవం ప్రతి సంవత్సరం మే 7 న జరుపుకుంటారు. ఈ రోజు ప్రపంచవ్యాప్తంగా అథ్లెటిక్స్ క్రీడలను ప్రోత్సహించడానికి మరియు ప్రజలలో ఫిట్‌నెస్, ఆరోగ్యకరమైన జీవనశైలి గురించి అవగాహన కల్పించడానికి కేటాయించబడింది.

**నిర్వహణ లక్ష్యం:**

ప్రపంచ అథ్లెటిక్స్ దినోత్సవం అథ్లెటిక్స్‌లో యువత భాగస్వామ్యాన్ని పెంచడం మరియు క్రీడల ద్వారా శారీరక, మానసిక ఆరోగ్యం గురించి అవగాహన కల్పించడం లక్ష్యంగా పెట్టుకుంది. ఈ రోజు, అథ్లెటిక్స్‌ను ప్రోత్సహించడానికి మరియు వివిధ కార్యక్రమాలను నిర్వహించడానికి, ముఖ్యంగా పాఠశాలలు, కళాశాలలు మరియు యువతతో సంబంధం ఉన్న సంస్థలలో, ప్రపంచవ్యాప్తంగా వివిధ క్రీడా సంఘాలు, పాఠశాలలు మరియు క్రీడా సంస్థలు పాల్గొంటాయి. ఈ రోజు, అథ్లెటిక్స్ క్రీడలను ప్రోత్సహించడంతో పాటు, క్రీడల ద్వారా సానుకూల దృక్పథాన్ని కలిగి ఉండటం, సహనం మరియు సమష్టి పనులు చేసే తత్వాన్ని పెంపొందించడం వంటి లక్ష్యాలను కూడా కలిగి ఉన్నాయి. ప్రపంచ అథ్లెటిక్స్ దినోత్సవం, క్రీడల ద్వారా ప్రజల శారీరక మరియు మానసిక ఆరోగ్యాన్ని మెరుగుపరచడానికి మరియు అథ్లెటిక్స్‌లో ఆసక్తిని పెంచడానికి ఒక అద్భుతమైన మార్గం.

**ప్రపంచ అథ్లెటిక్స్ దినోత్సవం ప్రాముఖ్యత:**

అథ్లెటిక్స్‌లో యువత భాగస్వామ్యం పెరగడానికి ప్రోత్సహిస్తుంది. క్రీడల ద్వారా ఆరోగ్యం, ఫిట్‌నెస్ గురించి అవగాహన కల్పిస్తుంది. అథ్లెటిక్స్‌ను ప్రోత్సహించడం ద్వారా క్రీడా సంస్కృతిని పెంచుతుంది. యువతలో క్రీడా తత్వాన్ని మరియు సహనం, సమష్టి పనులు చేసే తత్వాన్ని పెంపొందిస్తుంది. ప్రపంచ వ్యాప్తంగా అథ్లెటిక్స్ క్రీడలను ప్రోత్సహించడానికి సహాయపడుతుంది.

**ప్రపంచ అథ్లెటిక్స్ దినోత్సవం చరిత్ర**

అంతర్జాతీయ అమెచ్యూర్ అథ్లెటిక్ ఫెడరేషన్ (ఐఏఏఎఫ్) 1996లో ప్రపంచ అథ్లెటిక్స్ దినోత్సవాన్ని ప్రవేశపెట్టింది. అయితే, ఈ ప్రక్రియ 1912లో స్వీడన్‌లో ప్రారంభించబడింది. మరియు క్రమంగా అంతర్జాతీయ సంఘంగా అభివృద్ధి చెందింది. ప్రపంచ అథ్లెటిక్స్ దినోత్సవాన్ని 1996లో ప్రిమో నెబియోలో ప్రవేశపెట్టారు. మొట్టమొదటి ప్రధాన కార్యాలయం స్టాక్‌హోమ్‌లో, తరువాత లండన్‌లో ఉంది. ప్రస్తుత ప్రధాన కార్యాలయం మొనాకోలో ఉంది. 2001లో, ఇంటర్నేషనల్ అమెచ్యూర్ అథ్లెటిక్ ఫెడరేషన్ పేరును ఇంటర్నేషనల్ అసోసియేషన్ ఆఫ్ అథ్లెటిక్స్ ఫెడరేషన్స్‌గా మార్చారు.

**అంతర్జాతీయ అథ్లెటిక్స్ సమాఖ్యల సంఘం యొక్క ప్రాముఖ్యత**

అథ్లెటిక్స్‌కు సంబంధించిన అన్ని ప్రధాన ఈవెంట్‌లను నిర్వహించే ఐఏఏఎఫ్



క్రమశిక్షణను కొనసాగించడానికి ఒక నిర్దిష్ట నియమ నిబంధనలను కలిగి ఉంది. ఐఏఏఎఫ్ వయస్సు పరిమితి, లింగ సంబంధిత మరియు డోపింగ్ సంబంధిత నియమాల వంటి ప్రాథమిక నియమాలను నిర్దేశిస్తుంది. వయస్సు-సంబంధిత నియమాలు సరళమైనవి మరియు అథ్లెట్లు సారూప్య సామర్థ్యాలు కలిగిన అథ్లెట్లతో పోటీ పడటానికి అనుమతిస్తాయి. డోపింగ్ సంబంధిత సమస్యలకు కొన్ని మార్గదర్శకాలు ఉన్నాయి మరియు వాటిని యాంటీ-డోపింగ్ ఏజెన్సీ నిర్వహిస్తుంది.

**ప్రపంచ అథ్లెటిక్స్ దినోత్సవం వెనుక ఉన్న నినాదం**

ప్రపంచ అథ్లెటిక్స్ దినోత్సవం వెనుక ఉన్న ప్రాథమిక ఉద్దేశ్యం "మెరుగైన ప్రపంచం కోసం అథ్లెటిక్". సామాజిక బాధ్యత కోసం ఐఏఏఎఫ్ దీనిని ఒక ప్రాజెక్ట్‌గా ప్రారంభించింది. ప్రపంచ అథ్లెటిక్స్ దినోత్సవాన్ని ప్రపంచవ్యాప్తంగా జరుపుకుంటారు. ఈ సంవత్సరం టోక్యో ఒలింపిక్స్‌లో ఒక భారతీయ అథ్లెట్ స్వర్ణం సాధించినందున 2022 ప్రపంచ అథ్లెటిక్స్ దినోత్సవం భారతదేశంలో ఒక ప్రత్యేక రోజు అవుతుంది . క్రీడా స్ఫూర్తిని ప్రోత్సహించడానికి ఇటువంటి కార్యక్రమాలను జరుపుకోవడం చాలా ముఖ్యం. ప్రతి సంవత్సరం, ఐఏఏఎఫ్ పాఠశాలలు మరియు కళాశాలలలో విభిన్న క్రీడా కార్యక్రమాలను నిర్వహిస్తుంది. క్రీడల గొప్ప చరిత్రను ప్రోత్సహించడం మరియు యువత అథ్లెటిక్స్ రంగంలో కొనసాగడానికి ప్రేరేపించడం చాలా ముఖ్యం. యువతలో క్రీడా కార్యక్రమాలను ప్రోత్సహించడానికి, ప్రజా అవగాహనను పెంచడానికి మరియు ఆశావహులకు అవగాహన కల్పించడానికి ఈ రోజు జరుపుకుంటారు.

**ముగింపు:**

ప్రపంచ అథ్లెటిక్స్ దినోత్సవం ఒక ముఖ్యమైన కార్యక్రమం, ఇది అథ్లెటిక్స్‌ను ప్రోత్సహించడానికి మరియు ఆరోగ్యకరమైన జీవనశైలిని అవలంబించడానికి ప్రజలకు ఒక వేదికను కల్పిస్తుంది. ఈ రోజు ద్వారా, మనం క్రీడల యొక్క ప్రాముఖ్యతను తెలుసుకుంటాము మరియు ఆరోగ్యకరమైన మరియు శారీరకంగా చురుకైన సమాజం కోసం పాటుపడవచ్చు.

# న్యాయ విజ్ఞాన సదస్సులు

**కడప లీగల్ - మేజర్ న్యూస్:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ అమరావతి ఆదేశానుసారంగా, జిల్లా ప్రధాన న్యాయమూర్తి, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ గౌరవ చైర్మన్ డాక్టర్ సి.యామిని, సీనియర్ సివిల్ జడ్జి, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ సెక్రటరీ ఎస్.బాబా ఫక్రుద్దీన్ అసంఘటిత కార్మికుల అవగాహన కార్యక్రమాల సందర్భంగా న్యాయ సేవాసదన్, కడప నందు జిల్లా అధికారులతో సమన్వయ సమావేశం నిర్వహించడం జరిగినది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. చట్టపరమైన సహాయం, ఆస్తి వివాదాలు, బాల కార్మికులు, ఉద్యోగి-యజమాని సమస్యలు, ఈ-శ్రమ కార్డుల పట్ల అవగాహన పెంచుకోవాలి, ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి, అసంఘటిత కార్మికుల/వ్యవసాయ కార్మికుల యొక్క సమస్యలను గుర్తించడం వారికి తగు న్యాయ సహాయం అందించడం, ఉచిత న్యాయ సహాయము, లీగల్ సర్వీసెస్ హెల్ప్ లైన్ నెంబర్ 15100 మొదలగు అంశాలపై అవగాహన కలిగించారు. జిల్లావ్యాప్తంగా 1-5-2025 నుండి 5-5-2025 (5 రోజులలో) జిల్లా వ్యాప్తంగా 46 అవగాహన కార్యక్రమాలు జరిగాయి ఈ సందర్భంగా 1648 అసంఘటిత కార్మికులు లబ్ధి పొందారు. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ఈ ఐదు రోజులలో 203 ఈ శ్రమ కార్డులను రిజిస్ట్రేషన్ చేయడం జరిగినది. తద్వారా అసంఘటిత కార్మికులకు




లబ్ధి చేకూరడం జరిగినది.అనంతరం 22 మంది అసంఘటిత కార్మికులకు ఈ శ్రమ కార్డులను గౌరవ చైర్మన్ కం జిల్లా ప్రధాన న్యాయమూర్తి జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కడప గౌరవ డాక్టర్ సి.యామిని గారు అందజేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ డైరెక్టర్ హ్యాండ్లూమ్ టెక్స్టైల్ కడప, రీజినల్ ట్రాన్స్పోర్ట్ ఆఫీసర్ కడప, ప్రాజెక్ట్ డైరెక్టర్ డ్వామా కడప, అసిస్టెంట్ లేబర్ ఆఫీసర్ కడప, కడప మేనేజర్ మున్సిపల్ కార్పొరేషన్, సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ కడప, మండల్ ఎడ్యుకేషనల్ ఆఫీసర్ కడప, మండల పరిషత్ డెవలప్మెంట్ అధికారులు చింతకొమ్మదిన్నె, వల్లూరు, పెండ్లిమర్రి, చెన్నూరు, డిస్ట్రిక్ ఆఫీసర్ కడప మరియు వివిధ రంగాల అసంఘటిత కార్మికులు పాల్గొన్నారు.

# విద్యార్థులలో ఆధ్యాత్మికత, నైతిక విలువలను పెంపొందించాలి

**కలసపాడు మేజర్‌న్యూస్ :** నేటి సమాజంలో విద్యార్థులలో దేవుని యందు, భయభక్తులు కలిగి ఆధ్యాత్మిక జీవితంలో ముందుకు ఎదిగేటట్లు, సమాజంలో నైతిక విలువలను నేర్చుకొని సమాజానికి ఉపయోగపడే విధంగా విద్యార్థులను తయారు చేయాలని, ఆరోగ్య మాత మదర్ జనరల్ సిస్టర్ సరీనా అన్నారు. మంగళవారం ఆమె మండలంలోని హృదయ పేట గ్రామమును ఆరోగ్య మాత సిస్టర్స్ తో సందర్శించారు. అనంతరం ఆమె విద్యార్థినీ విద్యార్థులతో మరియు తల్లిదండ్రులతో మాట్లాడుతూ వేసవికాలంలో బిడ్డలు ఎండలకు తిరగకుండా విచారణలో ఫాదర్ కొత్తపల్లి మనోహర్ ఏర్పాటుచేసిన స్పోకెన్ ఇంగ్లీష్ శిక్షణ శిబిరాలలో పాల్గొని జ్ఞానాన్ని పెంపొందింప చేసుకోవాలన్నారు. అనంతరం చిన్నారులకు మిఠాయిలు పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో సిస్టర్ స్వప్న, సిస్టర్ అరుణ, గ్రామ ప్రజలు పాల్గొన్నారు



# ఎండ తీవ్రత నుండి రక్షించుకునేందుకు ఉద్యోగులుతగు జాగ్రత్తలు పాటించాలి

## ఆర్టీసీ బద్వేల్ డిపో మేనేజర్ నిరంజన్..



**బద్వేలు, మేజర్‌న్యూస్ :** వేసవికాలంలో ఎపిఎస్ఆర్టీసీ రవాణా శాఖలో పనిచేసే ఉద్యోగులు ఎండ తీవ్రత నుంచి రక్షించుకునేందుకు జాగ్రత్తలు పాటించాలని ఆర్టీసీ డిఎం నిరంజన్ ఆర్టీసీ బస్సులలో నిత్యం ప్రజలలో ఉంటూ బస్సులలో ప్రయాణం చేస్తు విధిని నిర్వర్తిస్తుంటారు ఈ వేసవి కాలంలో ఎండ తీవ్రతను తట్టుకునేందుకు తగు రక్షణ చర్యలు తీసుకోవాలని ఆరోగ్యంగా ఉన్నప్పుడే మనం ఏ పని అయినా సక్రమంగా పూర్తి చేయగలమని బద్వేల్ డిపో మేనేజర్ ఆర్ సి నిరంజన్ గారు అన్నారు అలాగే ఈ వేసవి తాపం నుండి కొంతైనా ఉపశమనం కలుగుతుందని ఆలోచనతో బద్వేల్ డిపో బస్టాండ్ ఆవరణంలో ఉద్యోగులకు డ్రైవర్ కండక్టర్ అలాగే ప్రయాణికులకు కూడా ఓఆర్ఎస్ ప్యాకెట్లను అందించడం జరిగిందిఈ వేసవి తాపానికి నీరు అధికంగా దాహం వేస్తుందని మీరు ఎక్కువగా తీసుకోవాల్సిన అవసరం ఉందని అదేవిధంగా నీళ్లలో ఓఆర్ఎస్ ప్యాకెట్లను కలుపుకొని తాగడం వలన డిహైడ్రేషన్ కలుగుతుందని ఎందుకు చెమట ఎక్కువ పోవడం వలన నీరసం వస్తుంది కనుక ఈ ఓఆర్ఎస్ ప్యాకెట్లు తాగడం వలన దప్పిక తీరి కొంత శక్తిని పొందే అవకాశం ఉంటుంది కనుక ప్రతి ఒక్కరు విధిగా ఈ ఓఆర్ఎస్ ప్యాకెట్లను వాడాలని ఆయన పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో విజిలెన్స్ డిపార్ట్మెంట్ హెడ్ గార్డ్ చెంచి రెడ్డి గారు కంట్రోలర్ బాబు గారు చార్ట్ కంట్రోలర్ సుధాకర్ గారు అలాగే ఆఫీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# పెయింటర్ రాజశేఖర్ మృతి చాలా బాధాకరం తెదేపా నాయకులు ఓబులాపురం రాజశేఖర్



**కలసపాడు మేజర్‌న్యూస్:** మండలంలోని చెన్నారెడ్డి పల్లె గ్రామంలో ఉండే ఓబులాపురం రాజశేఖర్ మృతి తెదేపా పార్టీకి తీరని లోటు అని బద్వేల్ తెలుగుదేశం పార్టీ నాయకులు డాక్టర్ ఓబులాపురం రాజశేఖర్ తెలిపారు బుధవారం చెన్నారెడ్డిపల్లిలో పెయింటర్ రాజశేఖర్ మృతికి పూలమాలవేసి శ్రద్ధాంజలి తెలిపారు చెన్నారెడ్డి పల్లె గ్రామంలో విషాదఛాయలు అమలుకున్నాయి పిల్లలు అనాధగా ఉండడం చూసి ప్రతి ఒక్కరు కన్నీరు మున్నీరయ్యారు ప్రభుత్వం ఆ కుటుంబాన్ని ఆదుకోవాలని వారు తెలియజేశారు ఈ కార్యక్రమంలో తెదేపా నాయకులు కొండా లక్ష్మీరెడ్డి నాగిరెడ్డి వెంకటరామిరెడ్డి సుర రామసుబ్బారెడ్డి ముత్తుముల చంద్రశేఖర్ రెడ్డి ఓబులాపురం శోభన్ ప్రసాద్ పాల్గొన్నారు.

# సుగవాసి పాలకొండ్రాయుడు మృతి కాపు జాతికి తీరని లోటు

## జనసేన పార్టీ నేత డా. దాసరి రవిశంకర్



**వేంపల్లె, మేజర్‌న్యూస్ :** కడప జిల్లాలోనే కాకుండా రాయలసీమలో గొప్ప రాజకీయ నాయకుడు సుగవాసి పాలకొండ్రాయుడు అని ఆయన మృతి కాపు జాతికి తీరని లోటని జనసేన పార్టీ పులివెందుల నియోజకవర్గ సీనియర్ నేత, డా. దాసరి రవిశంకర్ అన్నారు.ఆయన మరణవార్త విన్న దాసరి రవిశంకర్ రాయ చోటికి బయలుదేరి ఆయనకు శ్రద్ధాంజలి ఘటించారు. ఈ సందర్భంగా రవిశంకర్ మాట్లా డుతూ తెలుగు దేశం పార్టీ సీనియర్ నాయకుడుగా,రాజంపేట మాజీ ఎంపీగా, రాయ చోటి మాజీ ఎమ్మెల్యేగా పనిచేసిన సుగవాసి పాలకొండ్రా యుడు రాయచోటి నియోజ కవర్గ అభివృద్ధికి అందించిన సేవలు చిరస్మరణీయ మన్నారు.ప్రజా నాయకునిగా,కడప జిల్లాలోనే కాకుండా రాయలసీమ ప్రాంతంలో పేరున్న ముఖ్య నేత పాలకొండ్రాయుడని కొనియాడారు. ముఖ్యంగా జిల్లాలో ఏకైక కాపు నాయ కులుగా జాతి కోసం ఎంతో సేవ చేశారని చెప్పారు. పాలకొండ్రాయుడు ఆత్మకు శాంతి కలగాలని దేవున్ని కోరుకుంటున్నానని చెప్పారు.

# పారిశ్రామికవేత్త కోలా ప్రసాద్ ఆధ్వర్యంలో పుస్తకాలు పంపిణీ



**పులివెందుల, మేజర్‌న్యూస్ :** కె.పి ఫౌండేషన్ ఆధ్వర్యంలో 20 మంది విద్యార్థులకు డీఎస్సీ పుస్తకాలను ప్రముఖ పారిశ్రామికవేత్త కోలా ప్రసాద్ ఆధ్వర్యంలో సి ఎస్ ఐ చర్చి కాంపౌండ్ సమీపంలో ఉన్న ఆయన కార్యాలయంలో మంగళవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద విద్యార్థులు చదువుకునేందుకే కెపి ఫౌండేషన్ ఆధ్వర్యంలో 80 వేల రూపాయలు వెచ్చించి ఈ పుస్తకాలను పంపిణీ చేయడం జరిగిందన్నారు. ఏపీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఎన్నో సేవా కార్యక్రమాలు చేస్తున్నట్లు ఆయన తెలిపారు. సేవా కార్యక్రమాలు చేసేందుకు కెపి ఫౌండేషన్ ఎప్పటికీ ముందు ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో స్నేహిత అమృత హస్తం సేవ సమితి అధ్యక్షుడు రాజు, కోలా ప్రసాద్ యువసేన సభ్యులు, అంబేద్కర్ కమిటీ సభ్యులు అశోక్, గంగయ్య, మనోహర్, మాణిక్యరావు, మనీ, తదితరులు పాల్గొన్నారు.

# గుర్తు తెలియని వాహనం ఢీకొని వ్యక్తి తీవ్ర గాయాలు



**పులివెందుల క్రైమ్, మేజర్‌న్యూస్ :** పులివెందుల జేఎన్టీయూ కాలేజీ సమీపంలో గుర్తు తెలియని వాహనం ఢీకొని వ్యక్తి కి తీవ్ర గాయాలు జరిగిన సంఘటన చోటు చేసుకోవడం జరిగింది. వివరాలకు వెళితే స్థానికులు పాదాచారులు సమాచారం మేరకు వాహనం ఢీకొని వ్యక్తిని ఆసుపత్రికి తరలించేందుకు 108 ఫోన్ చేసి వైద్య చికిత్సల కోసం తరలిం చారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉందని స్థానికులు తెలిపారు.

# గ్రామీణ నిరుద్యోగ యువతకు ఉచిత నైపుణ్య శిక్షణ




**కడప ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్ :** కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో, సీడాప్ సౌజన్యంతో నిహార్ స్కిల్ ఎడ్యుకేషన్ ఆధ్వర్యంలో కడప శిక్షణా కేంద్రంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని గ్రామీణ నిరుద్యోగ యువతకు ఉచిత నైపుణ్య శిక్షణ అందించనున్నట్టు ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ రాజాసింగ్ ఒక ప్రకటనలో తెలిపారు. డీడీయూ-జీకేవై పథకం ద్వారా జూనియర్ సాఫ్ట్‌వేర్ వెబ్ డెవలపర్, ఎమర్జెన్సీ మెడికల్ టెక్నీషియన్, కంప్యూటర్ హార్డ్‌వేర్ అండ్ నెట్‌వర్కింగ్, బ్యూటీ థెరపీ కోర్సులలో నాలుగు నెలల పాటు శిక్షణ ఇచ్చేందుకు ఏర్పాట్లు చేయడం జరిగిందన్నారు. శిక్షణా కాలంలో ఉచిత భోజనం, వసతి, కంప్యూటర్ నైపుణ్యాలు, స్పోకెన్ ఇంగ్లీష్, లైఫ్ స్కిల్స్ శిక్షణ కల్పించబడుతుందని తెలిపారు. శిక్షణ అనంతరం ప్రభుత్వం గుర్తించిన సర్టిఫికెట్ తోపాటు అర్హతను బట్టి ఉద్యోగ అవకాశాలు కల్పించబడతాయని పేర్కొన్నారు. అభ్యర్థుల వయస్సు 18 నుండి 30 సంవత్సరాల మధ్య ఉండాలి. అర్హతకు అనుగుణంగా కోర్సులు అందుబాటులో ఉంటాయని తెలిపారు. గ్రామీణ పేద కుటుంబాల యువత ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని సూచించారు. ఆసక్తి ఉన్న వారు https://niharskill.com/enroll/ లింక్ ద్వారా వెంటనే నమోదు చేసుకోవాలి. మరిన్ని వివరాలకు 9063082227, 9966448807 నెంబర్లను సంప్రదించవచ్చని ఆయన పేర్కొన్నారు.

# గొప్ప తత్వవేత్త సంఘసంస్కర్త బ్రహ్మంగారు

పర్యాటక యాత్రస్థలంగా ప్రభుత్వం గుర్తించాలి – బ్రహ్మంగారి ఆరాధనోత్సవాల్లో పాల్గొన్న నర్రెడ్డి తులసిరెడ్డి.



**బ్రహ్మంగారిమఠం మేజర్‌న్యూస్ :** జగద్గురు భూత,భవిష్యత్తు వర్తమాన, కాలజ్ఞాన రచనలతో జనులను జాగృతి పరచిన శ్రీ పోతులూరు వీరబ్రహ్మేంద్రస్వామి తెలుగువారందరికి వారసత్వ ఆస్తి లాంటి వారని రాజ్యసభ మాజీ సభ్యులు,కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ముఖ్య అధికార ప్రతినిధి డాక్టర్ నర్రెడ్డి తులసిరెడ్డి పేర్కొన్నారు.మంగళవారం బ్రహ్మంగారి 332వ ఆరాధనోత్సవంలో పాల్గొన్నారు.శ్రీ వీరబ్రహ్మేంద్రస్వాముల వారిని ప్రత్యేక పూజల తో దర్శించుకోవ డం జరిగింది. అనంతరం మఠం ప్రాంగణంలో తిరిగి భక్తుల నడిగి సమస్యలు తెలుసుకున్నారు.ఈ సందర్భంగా తులసిరెడ్డి మాట్లాడుతూ బ్రహ్మంగారు గొప్ప సంఘ సంస్కర్త, భవిష్యత్ దార్శ నికుడు అన్నారు.నోస్టర్ డామ్ కంటే ముందుగానే భవిష్యత్తులో జరగబోయే కొన్ని పరిణామాలను స్పష్టంగా చెప్పిన వ్యక్తి కాలజ్ఞాని మాత్రమే అన్నారు.400 వందల సంవత్సరాల క్రితమే మత సామ రస్యాన్ని,కుల సామరస్యాన్ని ప్రభోదించి ఆచరించిన గొప్ప సంఘ సంస్కర్త బ్రహ్మంగారు.దూదేకుల కులానికి చెందిన సిద్ధయ్యను శిష్యుడిగా స్వీకరించాడు. చండాలుడైన కక్కయ్యను శిష్యుడిగా స్వీకరించాడు.మహిళా సాధికారితకు ఆనాడే పెద్దపీట వేశాడు.మహిళా విద్యను ప్రోత్సహించాడు.మాతృ స్వామ్య వ్యవస్థను నెలకొల్పాడు.తన కూతురు వీర నారాయణమ్మ సంతతి వారినే మఠాధిపతులుగా క్రీస్తు శకం 1608లో కార్తీకశుద్ధ ద్వాదశి నాడు పరిపూర్ణాచారి ప్రకృతాంబ దంపతులకు జన్మించాడు.ఒక వైపు మహిమలు చూపిస్తూ,మరొక వైపు తత్వాల ద్వారా సమాజంలో చైతన్యం కలిగించారు.85వయేట క్రీస్తుశకం 1693లో వైశాఖ శుద్ధ దశమినాడు కందిమల్లాయపల్లెలో బ్రహ్మంగారి మఠంలో జీవ సమాధి అయ్యారు.ఆయన బోధనలు నేటి సమాజానికి ఎంతో అవసరం. సాయి బాబా జీవించిన షిర్డీని అభివృద్ధి చేసినట్లు బ్రహ్మంగారి మఠాన్ని అభివృద్ధి చేయాలి. ఈ మఠం మనకు వారసత్వంగా సంక్రమించిన ఆస్తి. దీనికి మరిన్ని మెరుగులు దిద్ది భావి తరాలకు అందించాల్సిన బాధ్యత నేటి తరానికి చెందిన మనమీద వున్నదని తులసిరెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ కమిటీ సభ్యులు అమర్నాథరెడ్డి కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు

## అబ్దుల్ కలాంను విద్యార్థులు ఆదర్శంగా తీసుకోవాలి




**ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్:** అబ్దుల్ కలాంను విద్యార్థులు ఆదర్శంగా తీసుకోవాలని ఉత్తమ ఉపాధ్యాయులు గజ్జల వెంకటేశ్వర రెడ్డి తెలిపారు. మంగళవారం స్థానిక రామేశ్వరంలోని బాలబాలికల గ్రంథాలయం ఆధ్వర్యంలో వసంత పేట మున్సిపల్ హైస్కూల్ లో జరుగుతున్న గ్రంథాలయ వేసవి విజ్ఞాన శిబిరంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాజీ రాష్ట్రపతి అబ్దుల్ కలాం ప్రపంచానికి ఆదర్శంగా నిలవడంతో పాటు, భారతదేశ కీర్తిని దశదిశలా వ్యాప్తి చేశారని కొనియాడారు. అటువంటి మహనీయుల జీవితాన్ని విద్యార్థులు ఆదర్శంగా తీసుకోవాలని తెలిపారు. అనంతరం విద్యార్థులకు జిరాఫీ చెస్ కోచ్‌లు నాగార్జున, అరవింద్ జిరాఫీ చెస్, క్యారమ్స్, ఖోఖో నేర్పించారు. ఈ కార్యక్రమంలో పప్రధానోపాధ్యాయులు సుజాతమ్మ, గ్రంథాలయ రికార్డు అసిస్టెంట్ ఇబ్రాం సాహెబ్ పాల్గొన్నారు.

# సంక్షేమ పథకాలపై ప్రజల్లో అవగాహన కల్పించాలి



**కడప రూరల్, మేజర్‌న్యూస్:** ప్రభుత్వం అందిస్తున్న ప్రజా సంక్షేమ పథకాలపై ప్రజల్లో అవగాహన కల్పించి, పథకాలను ప్రజలకు చేరువ చేయాలని ప్రభుత్వ విప్, కడప ఎమ్మెల్యే రెడ్డప్ప గారి మాధవి పార్టీ ముఖ్య నాయకులకు, కార్యకర్తలకు సూచించారు. నగరంలోని 26వ డివిజన్లో మంగళవారం టిడిపి జిల్లా అధ్యక్షుడు శ్రీనివాసరెడ్డి సారధ్యంలో ఎమ్మెల్యే వారివి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కడప నియోజకవర్గ వ్యాప్తంగా జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకుపోవాలని చెప్పారు. డివిజన్ లో సమస్యలు ఉంటే, వాటిని ప్రజా దర్బార్ కార్యక్రమంలో పరిష్కరించే దిశగా నాయకులు ముందుండాలని అన్నారు. తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్రవ్యాప్తంగా చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలు, నగరానికి ప్రత్యేకంగా అందిస్తున్న ప్రాధాన్యత, మౌలిక సదుపాయాలపై విస్తృత కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకువెళ్లే బాధ్యత వహించాలన్నారు. ప్రజా సమస్యలు పరిష్కరించి, డివిజన్ ప్రజల్లో నమ్మకం పొందినప్పుడే, గుర్తింపు లభిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# రోడ్డు విస్తరణ సంబంధించి ముసాయిదా సిద్ధం



**ఎర్రగుంట్ల రూరర్, మేజర్‌న్యూస్:** ఎర్రగుంట్ల మున్సిపల్ పరిధిలోని పాత బిల్డింగ్ ఉండే ఏరియాలో సర్కులేషన్ నెట్ వర్క్ ముసాయిదా సిద్ధం చేశామని ఎర్రగుంట్ల మున్సిపల్ కమిషనర్ శేష ఫణి తెలిపారు మంగళవారం తన కార్యాలయంలో ఈ ముసాయిదాను టౌన్ ప్లాన్ అధికారుల ఆధ్వర్యంలో విడుదల చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎవరికైనా అభ్యంతరాలు ఉంటే ఏడు రోజుల్లోపు మున్సిపల్ కార్యాలయంలో తెలియజేయవచ్చు అన్నారు మున్సిపాలిటీ పరిధిలోని క్రాంతి నగర్ , మహేశ్వర్ నగర్, శాంతినగర్ , దొండపాడు రోడ్డు వేం పల్లి రోడ్డు, ముదునూరు రోడ్డు న్యూ కాలనీ, శ్రీశ్రీ నగర్ వీరబ్బ చేను, తదితర ఏరియాలలో ఈ సర్కులేషన్ నెట్ వర్క్ ముసాయిదా సిద్ధం చేశామన్నారు. కేవలం పాత బిల్డింగులు ఉన్న ఏరియాలో మాత్రమే అక్కడ రోడ్డు విస్తరణ ఎక్కడ ఎక్కువగా ఉంటే దాని ప్రకారం రోడ్డు విస్తరణ జరుగుతుందన్నారు. దీనివల్ల ప్రజలకు చాలా అనుకూలంగా ఉంటుందన్నారు. ప్రజా అనుకూలం మేరకే ఈ ముసాయిదా అమలు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ టౌన్ ప్లానర్ తో పాటు ఇతరులు పాల్గొన్నారు

# అద్దెకు గదులు బహిరంగ వేలం

### పురపాలక కమిషనర్‌రాముడు



**పులివెందుల అర్బన్, మేజర్‌న్యూస్:** పులివెందుల మున్సిపాలిటీకి సంబంధించి వివిధ షాపింగ్ కాంప్లెక్స్‌లో ఖాళీగా ఉన్న షాపు రూములను అద్దెకు బహిరంగ వేలం నిర్వహిస్తున్నట్లు మున్సిపల్ కమిషనర్ రాముడు ఒక ప్రకటనలో తెలియజేశారు. ఈనెల 8న ఉదయం మున్సిపల్ కార్యాలయంలో 11 గంటలకు బహిరంగ వేలం నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. కావున ఆసక్తిగల వారు 8వ తేదీ 10– 30 నిమిషాల లోపు కార్యాలయంలో ధరఖాస్తు చేసుకొనవలని అయన తెలిపారు. బహిరంగ వేలము నందు పాల్గొనదలచిన అభ్యర్థులు పురపాలక సంఘ కార్యాలయం నందు రూ 100 చెల్లించి దరఖాస్తు పొందవలెను అయన తెలిపారు. బహిరంగ వేలము నందు ఆసక్తి గల అభ్యర్థులు నియమ నిబంధనలు,ఖాళీ గా వున్న షాప్ రూముల వివరములు తెలుసుకొనుట కొరకు ఆఫీసు పనివేళల యందు ఉ. 10.00 గం. ల నుండి సా. 5.00 గం. ల వరకు సంబంధిత రెవెన్యూశాఖ నందు రెవెన్యూ అధికారి, రెవెన్యూ ఇన్ స్పెక్టర్‌ను సంప్రదించాలని అయన తెలిపారు.